


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 14 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 299 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## దరిగాం అడవుల్లో ఆడపులి సేఫ్

**ఫలించిన అటవీశాఖ అధికారుల అన్వేషణ**
**పశువును వేటాడుతూ కెమెరాకు చిక్కిన ఆడపులి**
**కే-14, కే-16, కే-17 పులుల పాదముద్రలు సైతం గుర్తింపు**
**ఊపిరి పీల్చుకున్న అటవీ అధికారులు**

2లో..



# ఆ ఫార్మాసిటీ వద్దు

**హైదరాబాద్-వరంగల్ కారిడార్‌లో రద్దు చేయండి**
**హైదరాబాద్-విజయవాడ మధ్య కొత్త కారిడార్‌ను ఆమోదించండి**
**హైదరాబాద్ -నాగ్‌పూర్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వండి**
**ఎన్‌డీసీ, మెగా లెదర్ పార్, ఐఐహెచ్‌టీ మంజూరు చేయండి**
**కేంద్రం నుంచి రావాల్సిన బకాయి నిధులను విడుదల చేయండి**
**కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి**

**హైదరాబాద్, జనవరి 13 (అక్షరం న్యూస్):** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ప్రతిపాదించిన ఫార్మాసిటీని రద్దు చేసేందుకు అనుమతించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకుంటామని, కొత్త ప్రతిపాదనలు చేసేందుకు అనుమతించాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఢిల్లీలో పీయూష్ గోయల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి రాష్ట్రానికి రావాల్సిన వివిధ ప్రాజెక్టులు, వివిధ సమస్యలపై చర్చించారు. పారిశ్రామిక వికేంద్రీకరణలో భాగంగా, హైదరాబాద్‌లో రద్దీని తగ్గించేందుకు వీలుగా నగరానికి నలువైపులా పది ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేస్తామని రేవంత్‌రెడ్డి ఇటీవల మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా యాచారంలో ఒకే చోట 20వేల ఎకరాలలో ఫార్మాసిటీని నిర్మించాలన్న ప్రతిపాదనకు విరుద్ధంగా రేవంత్ తన నిర్ణయాన్ని వెల్లడించారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ముఖ్యమంత్రి తాము హైదరాబాద్ ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని స్పష్టం చేశారు. మరోవైపు తాము 500 నుంచి వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని, వాటి చుట్టూ నివాస స్థలాలు, పాఠశాలలు, కాలేజీలు, దవాఖానలు, ఆహార విక్రయ కేంద్రాలు ఉంటాయని అన్నారు. ఒక్కో ఫార్మా విలేజ్‌లో 10 ఫార్మా కంపెనీలు ఉంటాయని తెలిపారు. తాజాగా ఆయన కేంద్రం ముందు మరో కొత్త పారిశ్రామిక కారిడార్‌ను ప్రతిపాదించడంతోపాటు

మిగతా 2 లో..



## కూటమి సారథిగా మల్లికార్జున్ ఖర్గే..!

న్యూఢిల్లీ: తీవ్రమైన చర్చోపచర్చల అనంతరం 'ఇండియా' బ్లాక్ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎంపికయ్యారు. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ అత్యున్నత పదవి కోసం పోటీదారుగా ఉన్న బీహార్ సీఎం, జేడీయూ చీఫ్ నితీష్ కుమార్ శనివారంనాడు జరిగిన కూటమి వర్చువల్ మీట్‌లో కాంగ్రెస్‌కు చెందిన వేరెవరికైనా ఈ పదవి అప్పగించాలని సూచించినట్టు తెలుస్తోంది.

కాగా, శనివారంనాడు జరిగిన విపక్ష కూటమి వర్చువల్ మీట్‌లో తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ మినహా విపక్ష పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, డీఎంకే చీఫ్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, డీఎంకే నేత కనిమొళి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో విభేదాలు జాతీయ స్థాయి ఐక్యతకు అవరోధం కారాదని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.



## సంక్రాంతికి ఇండ్లకు వస్తున్న జనం

**ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్లు, బస్సులు**
**రద్దీగా మారిన విజయవాడ, వరంగల్ హైవేలు**
**పంతంగి, గూడూరు టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్**
**ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ చర్యలు**
**అంతటా రంగవల్లులు, క్రీడా పోటీలు**

**హైదరాబాద్, జనవరి 13 (అక్షరం న్యూస్):** పల్లెకు పండుగొచ్చింది. సంక్రాంతి పండుగ షురూ అయ్యింది. బతుకుదెరువు కోసం పట్నం వెళ్లిన వాళ్లంతా పండుగకు వరుస సెలవులతో ఊళ్లబాట పట్టారు. దాంతో బస్టాండ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. జనంతో బస్సులన్నీ నిండిపోతున్నాయి. హైదరాబాద్ %--% విజయవాడ, హైదరాబాద్ - వరంగల్ హైవేలు వాహనాలతో రద్దీగా మారాయి. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరుగకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. మరోవైపు ఉమ్మడి జిల్లాలో అంతటా సంక్రాంతి ముగ్గుల పోటీలు, పతంగుల ఆటలు జోరుగా నడుస్తున్నాయి.

కొత్త ఆంగ్ల సంవత్సరంలో తొలుత వచ్చే పండుగ సంక్రాంతి. మూడు రోజుల పండుగ కావడంతో వరుసగా సెలవులు ఉంటాయి. దీంతో నగరాలు, పట్టణాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారంతా తమ సొంతూర్లకు పయనమవుతారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపేందుకు మొగ్గు చూపుతారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. పండుగకు తోడు

మిగతా 2 లో..



## గత పాలనలో సాగునీటిపై ఖర్చు ఎక్కువ..ఫలితం తక్కువ

**నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 13 (అక్షరం న్యూస్):** నీటి పారుదల శాఖలో గత పాలకులు అప్పులు ఎక్కువ చేశారని, . అందుకు తగిన ఫలితం రాలేదని నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇప్పుడు అవసరమైన నిధులు వ్యయం చేసి కొత్త ఆయకట్టు సృష్టించాలని అధికారులను ఆదేశించారు. జలసౌధలో నేడు నీటి పారుదల శాఖపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది కొత్త ఆయకట్టు కు

మిగతా 2 లో..

## ఆర్థిక క్రమశిక్షణ లేని పార్టీ బీఆర్ఎస్..

**మంత్రి శ్రీధర్ బాబు**



• 2లో

## మణిపూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి..



• 2లో

## అయోధ్యకు హైదరాబాద్ నుంచి 1265 కిలోల లడ్డూ



• 2లో

## ట్రావెల్ బస్సులో మంటలు..

## మహిళ సజీవదహనం



**జోగులాంబ గద్వాల , జనవరి 13 (అక్షరం న్యూస్):**

జోగులాంబ గద్వాల జిల్లాలో ట్రావెల్ బస్సు బోల్తాపడి మంటలు రావడంతో మహిళ సజీవదహనమైంది. అమెజాన్ జగన్ ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు శుక్రవారం రాత్రి 7:30 గంటలకు హైదరాబాద్‌లోని మియాపూర్ నుంచి ఏపీలోని చిత్తూరుకు వెళ్తుంది. ఇందులో మొత్తం 34 మంది ప్రయాణికులు ఇద్దరు డ్రైవర్లు ఉన్నారు. మధ్యరాత్రి 2.30 గంటల ప్రాంతంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం టెన్త్ బెటాలియన్ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటంతో అదే క్రమంలో లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడిందిఅప్రమత్తమైన ప్రయాణికులు బస్సులోంచి బయటకు వచ్చారు. మెహిదీపట్నంకు చెందిన మాలతి (40) బస్సులోని సీటు కింద ఇరుక్కుపోయింది. కేకలు విన్న తోటి ప్రయాణికులు శతవిధాలా ప్రయత్నించారు. వెంటనే షార్ట్ సర్క్యూట్‌తో బస్సులో పొగలు రావడంతో భయంతో వారు బయటకు వెళ్లిపోగా.. అకస్మాత్తుగా మంటలు అంటుకుకొని బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఆ మంటల్లోనే ఆమె సజీవ దహనమైంది. కాగా ఇమ్రాన్ అనే యువకుడు ప్రాణాలను పణంగా పెట్టి ఐదుగురు ప్రయాణికులను కాపాడారు.

## ఆటోడ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాల్సిందే

**వారి సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతాం**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరికి మంచి చేయబోయి ఇంకొకరి ఉసురు పోసుకోవడం తగదు: హరీశ్‌రావు**

**సిద్దిపేట , జనవరి 13 (అక్షరం న్యూస్):** ప్రభుత్వం ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని, నెలకు రూ. 15 వేల చొప్పున జీవనభృతి ఇవ్వాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట ఆటో క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు ఆటల పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయారని, రాష్ట్రంలోని 6 లక్షల మంది ఆటోడ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని తప్పుపట్టడం లేదని, ఒకరికి మంచి చేయడానికి ఇంకొకరి కడుపు కొట్టొద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. ఆటో కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. సిద్దిపేట జిల్లా ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీలో 1,480 మంది

మిగతా 2 లో..



# ఆ ఫార్మాసిటీ వద్దు

ఫార్మాసిటీకి కూడా మరో ప్రతిపాదన చేస్తామని చెప్పడం గమనార్హం. హైదరాబాద్ వయా మిర్యాలగూడ –విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రికి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు. దీంతో ఈ కొత్త కారిడార్‌లోనే ఫార్మాసిటీకి సంబంధించిన ప్రతిపాదన చేస్తారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

తెలంగాణకు లెదర్ పార్క్ మంజూరు చేయండి
హైదరాబాద్ –నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని, దీనివల్ల రాష్ట్రానికి రూ. 2,300 కోట్లు విడుదలవుతాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరైందని, నాటి కేంద్రమంత్రి ఆనంద్‌శర్మ దానికి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు మరో ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్ మంజూరు చేసిందని గుర్తుచేస్తూ.. తెలంగాణలో కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని తెలిపారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ, ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వండి
కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు కేంద్రం నుంచి రావాల్సిన రూ. 4,256 కోట్ల ధాన్యం సబ్సిడీ నిధులను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ, యాసంగి బాయిల్డ్ రైస్ సమస్య, సీఎమ్మార్ గడువు పెంపు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళిశాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులపై అధిష్ఠానంతో చర్చ
అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల అభ్యర్థుల ఎంపికకు సంబంధించి చర్చించినట్టు తెలిసింది. ముందుగా ఎమ్మెల్యే కోటా ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో ఎవరిని అభ్యర్థులుగా ప్రకటించాలనే అంశంపై చర్చించారు. ఇప్పటికే ఇద్దరు అభ్యర్థుల ఎంపికపై ఓ అంచనాకు వచ్చినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే రెండో విడత భారత్ జోడో న్యాయ యాత్రను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం మణిపూర్ నుంచి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు హాజరుకానున్నారు. అనంతరం సీఎం తిరిగి రాష్ట్రానికి రానున్నారు.

టెక్స్‌టైల్ పార్క్‌ను గ్రీన్‌ఫీల్డ్‌కు మార్చండి
కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్‌కు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్రమంత్రిని సీఎం అభ్యర్థించారు. గ్రీన్‌ఫీల్డ్‌కు మార్చితే పార్‌కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అకడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. టెక్నికల్ టెక్స్‌టైల్స్ (బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ /టెస్టింగ్ సెంటర్‌ను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని తెలుపుతూ.. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం(ఐఐహెచ్‌టీ)ని మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

## ఆర్థిక క్రమశిక్షణ లేని పార్టీ బీఆర్ఎస్..

రామగిరి, జనవరి 13 (అక్షరం న్యూస్): గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వ్యవహరించిందని, గత ప్రభుత్వం విధానాల వల్ల ఆర్థికంగా రాష్ట్రం చితికి పోయిందని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు. మండలంలోని కల్వచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనాన్ని, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు తెలంగాణ రాష్ట్రంను అప్పుల ఊబిలోకి దించారని, నూతనంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుతో పరిస్థితిని అంచనా వేస్తూ.. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు సాగుతున్నామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను సబ్బండ వర్గాలను దృష్టిలో ఉంచుకొని రూప కల్పన చేసినవేనన్నారు. ఇందులో మహిళలకు పెద్ద పీట వేశామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

అలాగే 5లక్షల నుండి పది లక్షలకు ఆరోగ్య శ్రీని పెంచామన్నారు. దశల వారీగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ఉచితంగా 200 యూనిట్‌ల విద్యుత్, నిరుపేదలకు సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. కల్వచర్ల నుండి లోంకకేసారం గ్రామం వరకు సిసి రోడ్డు వేసేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో తీసుకున్న అర్జీలను పరిశీలించి నిజమైన నిరుపేదలకు న్యాయం చేస్తామన్నారు.

ప్రభుత్వ ఫలాలను పొందేందుకు ఎవరికి పైసా లంచం ఇవ్వరాదని ప్రజలను కోరారు. ప్రజలకు మేలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మాది ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వమేనన్నారు. విద్య, వైద్యం, ఇండ్లు తదితర హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించడం ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఇండ్లకు వస్తున్న జనం

రెండో శనివారం రావడంతో మరింత కలిసొచ్చినట్లయ్యింది. ఇక జిల్లాలో ఉన్న ఆంధ్రా ఉద్యోగులు సైతం తమ ప్రాంతానికి క్యూ కట్టారు. చౌటుప్పల్, బీబీనగర్, బొమ్మలరామారం, భువనగిరిలో ఉన్న పలు కంపెనీల్లో పనిచేస్తున్న వారు ఆంధ్రా బాట పట్టారు.

బస్టాండ్లు కిటకిట..
పండుగ ప్రయాణాలతో బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రయాణికులతో బస్టాండ్లన్నీ రద్దీగా మారిపోయాయి. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణం ఉండటంతో మరింత రద్దీ నెలకొంది. దీంతో బస్సులన్నీ పూర్తిగా నిండిపోతున్నాయి. కనీసం నిలబడి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతూనే జనం ప్రయాణాలు సాగిస్తున్నారు.

హైవేలపై భారీగా రద్దీ..
ఉమ్మడి జిల్లా మీదుగా రెండు ప్రధాన జాతీయ రహదారులు వెళ్తున్నాయి. హైదరాబాద్ %--% విజయవాడ, హైదరాబాద్ %--% వరంగల్ హైవేలు ఉన్నాయి. ఏపీ ప్రజలకు సంక్రాంతి ముఖ్యమైన పండుగ కావడంతో హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి ఏపీకి పెద్ద ఎత్తున బయల్దేరారు. బస్సులు, సొంత వాహనాలైన కార్లు, బైక్‌లపై వెళ్తున్నారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో వాహనాలు వస్తుండటంతో చౌటుప్పల్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అవుతున్నది. దీంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. ఫలితంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక వరంగల్ హైవేపై బీబీనగర్ నుంచి ఆలేరు వరకు వాహనాల రద్దీ పెరిగింది. పంతంగి, గూడూరు, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ పెద్ద సంఖ్యలో వచ్చే వాహనాలతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఇబ్బందులు లేకుండా చర్యలు
పండుగ రద్దీ నేపథ్యంలో అధికారులు, పోలీసులు ప్రణాళిక రూపొందించారు. హైవేలపై ట్రాఫిక్ జామ్ కాకుండా, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. అదనపు సిబ్బందితో విధులు నిర్వహిస్తున్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ చేస్తున్నారు. చెక్ పాయింట్లు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు. జంక్షన్ల వద్ద హైవేలకు ఇరువైపులా స్టాపర్లను ఏర్పాటు చేశారు. గూడూరు, పంతంగి టోల్ ప్లాజాల వద్ద కౌంటర్లను పెంచారు.

సంక్రాంతి సంబురాలు షురూ..
సంక్రాంతి అంటేనే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, రంగురంగుల ముగ్గులు, పతంగుల ఆటలు. భోగి ఆదివారం అయినప్పటికీ గ్రామాల్లో అప్పుడే పండుగ శోభ సంతరించుకున్నది. పల్లెలు, పట్టణాలు పండుగ వాతావరణంతో కళకళలాడుతున్నాయి. మహిళలు, యువతులు ముగ్గులు వేస్తూ కనిపిస్తున్నారు. చిన్నాపెద్ద పతంగులు ఎగురవేస్తూ సంతోషంగా గడుపుతున్నారు. మహిళల కోసం అంతటా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. పండుగ నేపథ్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి.

# అంతటా మంచు దుప్పటి.





ఖమ్మం : నగరం, పట్టణం , గ్రామం తారతమ్యం లేకుండా అంతటా పొగ మంచు ఆవరించి ఉన్నది. ప్రతిరోజు తెల్లవారుజామున మంచు దుప్పటి పరుచుకున్నది. తెల్లవారుజామున మొదలుకొని ఉదయం 10 గంటల వరకు పొగ మంచు గ్రామాలను కమ్మేస్తున్నది. వివిధ పనులపై రోడ్లపై వెళ్లడానికి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముందు మీటర్ దూరంలో ఏ వాహనం వస్తున్నది గుర్తించలేని పరిస్థితి నెలకొన్నది. వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్తున్నప్పటికీ తరచూ చిన్న చిన్న ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈసారి శీతాకాలంలో పొగ మంచు అత్యధికంగా ఆవరించి ఉండటం పాదాచారులకు, వాహనదారులను ఇబ్బందులు పెడుతున్నాయి. పొగ మంచు దృష్ట్యా ఖమ్మం నగరం తో పాటు వివిధ మండలాలు, గ్రామాల్లోని ప్రజలు తమ పనులను త్వర త్వరగా పూర్తి చేసుకోవడానికి పొగ మంచు అడ్డంకిగా మారుతున్నది. చలి తీవ్రత అత్యధికంగా ఉండడంతో చిన్న పిల్లలు , వృద్ధుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చలికాలం ముగిసేంతవరకు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.

## మణిపూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి..

**హైదరాబాద్, జనవరి 13 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం(జనవరి 14) మణిపూర్ వెళ్లనున్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో నాయ్ యాత్ర ప్రారంభించనున్నారు.
మణిపూర్ నుంచి ముంబయి వరకు ఈ యాత్ర కొనసాగనుంది.
రాహుల్ గాంధీ ప్రారంభించనున్న భారత్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు రేపు సీఎం రేవంత్ రెడ్డి మణిపూర్ కు బయల్దేరి వెళ్లనున్నారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో ఉన్నారు. ఆదివారం సీఎం రేవంత్.. ఢిల్లీ నుంచి నేరుగా మణిపూర్ కు వెళ్లి యాత్రలో పాల్గొంటారు.

భారత్ జోడో నాయ్ యాత్ర.. జనవరి 14న మణిపూర్ లో మొదలై 66 రోజులు పాటి సాగి ముంబయిలో మార్చి 30న ముగుస్తుంది. 66 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కిలోమీటర్ల పాటు యాత్ర కొనసాగనుంది. దాదాపు 100 లోక్‌సభ స్థానాల్లో చేపట్టే ఈ యాత్రలో అన్ని వర్గాల వారితో రాహుల్ గాంధీ మాట్లాడతారు.

## అయోధ్యకు హైదరాబాద్ నుంచి 1265 కిలోల లడ్డూ

**హైదరాబాద్, జనవరి 13 (అక్షరం న్యూస్):**
సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని శ్రీరామ్ కేటరర్స్‌కు అరుదైన అవకాశం దక్కింది. ఈ నెల 22న అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా లడ్డూ తయారు చేసే భాగ్యం కల్పించారు.
తయారీకి అనుమతులిస్తూ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర.. శ్రీరామ్ కేటరింగ్‌కు లేఖ పంపింది. ఇంతటి అదృష్టం దక్కడం తన పూర్వజన్మ సుకృతమని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాగభూషణం రెడ్డి తెలిపారు.

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం కోసం తాము 1,265 కిలోల లడ్డూ తయారు చేస్తున్నామని తెలిపారు. సంక్రాంతి రోజున లడ్డూ తయారీ మొదలుపెట్టి 17వ తేదీ కి పూర్తి చేస్తామన్నారు. అదే రోజు ప్రత్యేక పూజల అనంతరం రోడ్డు మార్గాన అయోధ్యకు తీసుకెళ్లనున్నట్లు నాగభూషణం రెడ్డి వివరించారు.

## గత పాలనలో సాగునీటిపై ఖర్చు ఎక్కువ..ఫలితం తక్కువ

సాగునీరు అందించే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడాది చివర నాటికి కొత్తగా 4.5 నుంచి ఐదు లక్షల ఎకరాలకు నీరందించే విధంగా ప్రాజెక్టుల పనులు వేగవంతం చేస్తున్నట్టు అధికారులు వివరించారు.

కొత్తగా ప్రాజెక్టులలో నీరందించే విషయంలో అడ్డంకులన్నీ అధిగమించి సకాలంలో నీరందించాలని సూచించారు. రాబోయే జూన్ నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులు, ఏడాది చివర నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టు లపై పనులు వేగవంతం చేయాలన్నారు. కృష్ణ, గోదావరి బేసిన్ లలో సుమారు 18 ప్రాజెక్టులలో పలు ప్యాకేజల కింద ఈ ఏడాది చివర నాటికి నీరందిస్తామన్నారు. రాబోయే 5 ఏళ్లలో ఏ ప్రాజెక్టులలో కొత్త ఆయకట్టు ఎంత ఇస్తున్నామో సమాచారం సిద్ధం చేయాలని కోరారు..

కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చే విషయంలో ఉన్న ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కొత్త ఆయకట్టు కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంథని నియోజక వర్గానికి నీరందించే పనులు చేపట్టాలన్నారు. రాబోయే వేసవి కాలంలో రాష్ట్రంలో చెరువుల పూడిక కార్యక్రమాలు, జంగిల్ కటింగ్ చేపట్టాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వర్షాకాలం లోపు అన్ని చెరువుల పనులు పూర్తవ్వాలని కోరారు.

ఐడిసి పరిడిలో ఉన్న అన్ని చిన్న ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో చేసిన తప్పిదాలపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ ప్రారంభమైందన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ పైన విచారణ కోసం హైకోర్టు చీఫ్ జడ్జి కి లేఖ రాయడం జరిగిందని, . సిట్టింగ్ జడ్జి ని కేటాయించిన వెంటనే విచారణ ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు కోయిన ప్రాజెక్టు నుంచి వంద టీఎంసీ నీరు మనకు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మహారాష్ట్ర కు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే విద్యుత్ ఉత్పత్తి కి సంబందించిన వ్యయం అందిస్తామని సూచించామని తెలిపారు.

## ఆటోడ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాల్సిందే

ఆటోడ్రైవర్లు సభ్యులుగా ఉన్నారని, వారే సిద్దిపేటకు బ్రాండ్ అంబాసిడర్లు అని వెల్లడించారు. ఆటోడ్రైవర్లు నిత్యం బిజీగా ఉంటూ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టరని, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం ఆటలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.
కోమటి చెరువుపై కైట్ ఫెస్టివల్ ప్రారంభం
పతంగుల పండుగ అంటేనే ఆనందం, ఆహ్లాదం అని, పతంగులకు దారం ఆధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు ఆధారమని హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోమటిచెరువు వద్ద కైట్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించి, ప్రజలతో కలిసి పతంగులు ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దరిగాం అడవుల్లో ఆడపులి సేఫ్

**హైదరాబాద్, జనవరి 13 (అక్షరం న్యూస్):**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ కారిడార్‌లో అటవీ అధికారులు చేపట్టిన పులుల అన్వేషణ ఎట్టకేలకు ఫలించింది. విషప్రయోగంలో చనిపోయిందనుకున్న ఎస్–6 పులి క్షేమంగానే ఉన్నట్టు తెలిసింది. దరిగాం అటవీ ప్రాంతంలో ఎస్–6 పులి.. పశువులను వేటాడుతూ కెమెరాకు చిక్కింది. దరిగాం అడవుల్లో కే–15 ఈ నెల 6న మరణించగా, మరుసటి రోజే ఐదేండ్ల మగ పులి ఎస్–9 సైతం చనిపోయింది. దీంతో సీరియగా తీసుకున్న ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తు చేపట్టారు.విషప్రయోగం జరిగినట్టు గుర్తించారు. అదే ప్రాంతంలో నాలుగు పులుల పాదముద్రలు లభించడంతో అన్వేషణ మొదలుపెట్టారు. ఈ నెల 9న టైగర్ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. మొదటి రోజు 14 ట్రాకింగ్ బృందాలు, 22 ట్రాప్ కెమెరాలతో దరిగాం అటవీ ప్రాంతాన్ని జల్లెడపట్టారు. పులుల జాడ తెలియకపోవడంతో ట్రాకింగ్ బృందాల సంఖ్యను 72కు పెంచి దరిగాంతోపాటు సర్కపల్లి, గొంది అటవీ ప్రాంతాల్లోనూ గాలింపు చర్యలు చేపట్టారు.105 కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ నెల 11న దరిగాం గొంది అటవీ ప్రాంతంలో పశువుపై పులి దాడి చేస్తూ ట్రాప్ కెమెరాకు చిక్కింది. దాని పాదముద్రల ఆధారంగా మూడేండ్ల వయస్సున్న ఆడపులి ఎస్–6గా అధికారులు గుర్తించారు. కే–14, కే–16, కే–17 పులుల పాదముద్రలను సైతం అటవీ అధికారులు గుర్తించారు. పులులు సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



# పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### –రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్**

పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రామగిరి మండలంలో పర్యటించి కల్వచర్ల గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో నిర్మించిన పల్లె దవాఖానాను, నూతన గ్రామపంచాయతీ భవనమును ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పల్లె దవాఖానాలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్, డిస్పెన్సరీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్ ఏరియా, యోగా, డ్రెస్సింగ్ రూమ్ లను పరిశీలించి, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, తహసిల్దార్ రామ్ చందర్ రావు, ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్ గంట పద్మ వెంకట



రమణారెడ్డి, ఉప సర్పంచ్, ఎంపిటిసి సందీప్, గ్రామ వార్డ్ సభ్యులు, కో ఆప్షన్ మెంబెర్స్, ఇతర ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్, ఎం.ఎల్.హెచ్.పి.– బి. ధీరజ, ఎం.పి.హెచ్. డబ్ల్యూ డి. తార, పి.తిరుమల, ఆశా లు డి.విజయ లక్ష్మీ, ఆర్. రాజ్యలక్ష్మీ, టి. స్వప్న, ఈ.శారద, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు.

**ముగ్గుల పోటీలో పాల్గొన్న పట్టణ మహిళలు.**

**బహుమతులు ప్రధానం చేసిన కౌన్సిలర్ పూర్ణ చారి.**





**హనుమకొండ/ పరకాల /జనవరి 13, అక్షరం న్యూస్**

అంగరంగ వైభవంగా పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ పూర్ణచారి ఆధ్వర్యంలో పద్మశాలి భవన్ లో ముగ్గుల పోటీలో నిర్వహించారు. ఈ పోటీలలో పరకాల పట్టణ మహిళలు భారీగా చేరుకొని వివిధ కళారూపాలను తీర్చిదిద్దారు. శ్రీ సీతారామస్వామి, దుర్గామాత, అమరవీరుల జిల్లా కోసం అమరధామం, పరిపాలన శాఖలను తెలిపే విధంగా రకరకాల ముగ్గులను వేసి తమ ప్రతిభ పటావలను నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వీటిని పరిశీలించేందుకు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, పరకాల ప్రముఖ వైద్యులు లలిత రాజేశ్వర ప్రసాద్, ముగ్గుల పోటీలను పరిశీలించి మహిళలను అభినందించారు. ప్రధమ బహుమతిగా శ్రీ సీతారామచంద్రస్వామి వెండి ప్రతిమను బోయిని రమాదేవి, రెండో బహుమతి ఎం. భావన, మూడో బహుమతి పెరుమండ్ల సంధ్యారాణి, ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి జయపాల్ రెడ్డి, మహిళ కౌన్సిలర్లు నల్లల జ్యోతి అనిల్, శనిగిరపు రజిని నవీన్, మార్క ఉమా రఘుపతి గౌడ్, మడికొండ సంపత్, పసుల లావణ్య రమేష్, పరకాల ప్రముఖ వైద్యులు డాక్టర్ కాశయ్య, నాయకులు మార్త బిక్షపతి, దుంపటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీ అండ్ ఎండి బలరాం ఐఆర్ఎస్ కు స్వాగతం పలికిన రామగుండం రీజియన్ జిఎంలు అధికారులు.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 13/అక్షరం న్యూస్:**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఐఆర్ఎస్ శనివారం ఉదయం 2:45 ఏ.ఎం గంటలకి ఆర్ జి –1 ఏరియా లోని చైర్మన్ బంగ్లా కి వచ్చారు. వారికి ఆర్ జి–1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్,ఆర్–1 ఏరియాలోని మైన్స్అండ్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి లు అందరూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆర్ జి–2 ఏరియాలోని ఓసి –3,ఆర్ జి–1 ఏరియా లోని జీడికే–2 ఇంక్లైన్ గనులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి–1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్,ఆర్ జి రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య, ఆర్ జి–2 ఏరియా జిఎం ఎల్వి సూర్యనారాయణ,ఆర్ జి–1ఏరియా ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య రాములోరి అక్షింతలు పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 13**



శ్రీరాముడి జన్మస్థలం అయోధ్యలో జనవరి 22న బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతున్న సందర్భంగా ఇంటింటికి రామజ్యోతి గడప గడపకు శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం విధితమే. పెనుమర్తి సత్యనారాయణమూర్తి (పంతులు) ఆధ్వర్యంలో మొగుళ్ళ పల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అట్టి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు చింతకుంట గొమ్ముగూడెం జి పి పల్లి సి కత్తి గూడెం వీరాపురం కొత్త గుంపు పురవీధులలో మేళ తాళాలతో భాజాభజంత్రీలతో శ్రీరాముడి అక్షంతల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరాముడి అక్షింతలు తమ ముంగిటికి వస్తున్నాయన్న ఆనందంతో మహిళలు గృహము లను శుభ్రం చేసుకొని వాకిళ్లలో రంగవల్లి లను దిద్దుకొని శ్రీరామ నామాన్ని స్మరిస్తూ కాషాయ జెండాలను భుజాన ధరించి ఆనందకరమైన ఆహ్లాదకరమైన పండగ వాతావరణం లో బాల రాముడి యొక్క అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## ఎస్.ఎల్.పీ పదోన్నతి ఉతర్వుల అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్**

ఏ.ఎల్.పీ గని లో విధులు నిర్వహిస్తున్నా ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులను ఏపీఏ జీ.ఎం. కే.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర్ రావు ల ఆదేశాల మేరకు శనివారము గని ఆవరణ లో జరిగిన కార్యక్రమం నందు ఎస్. ఓ.ఎం. లు కే. జనార్ధన్, కే.తిరుపతి ల చేతుల మీదుగా ఎస్ ఎల్ పి టైం బాండ్ ప్రమోషన్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఏ ఏరియాలో 17 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని వారికి ఉత్తర్వులు అందజేశామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో టైం బాండ్ ప్రమోషన్స్ అందజేస్తున్నామని అలాగే వీరికి రావలసిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకితభవంతో పనిచేయాలని తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని అలాగే భద్రత ను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే పదోన్నతులు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గోన్నారు.

## ప్రజాలకి ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తాం...!

**ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్..**

**కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్న విప్..**

**ఘనస్వాగతం పలికిన చింతల్ తాన,అరెపల్లి గ్రామప్రజలు....**







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి – 13 (అక్షరం న్యూస్):**

ప్రజాలకి ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తాం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. శనివారం వేములవాడ అర్బన్ మండలం చింతల్ తాన, అరెపల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్నారు.. వేములవాడ ఎమ్మెల్యే గా ఎన్నికై మొదటిసారి గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన గ్రామాల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ముంపు గ్రామాల సమస్యలు అన్ని ఇన్ని కాదు అని ప్రతి గ్రామం సమస్యల మయంగా ఉన్నాయని అన్నారు.. గత%శీ%లో ముంపు గ్రామాల సమస్యలపై పోరాటం చేసిన వాడిగా ఇక్కడి సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్నవాడిగా తప్పకుండా ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానన్నారు.. ముంపు గ్రామాల సమస్యలు నాతోపాటు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకి కూడా తెలుసని వారు కూడా మనతోపాటు ఆందోళనలో పాల్గొన్నారని గుర్తు చేశారు.. మీ దయతో ఎన్నికల్లో గెలిచానని,ఈ పదవి ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మొదట గా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీపథకం కింద 10 లక్షల వరకు అమలు చేసమని అన్నారు.. నా గెలుపులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## సింఎంది ని కలిసిన ఏఐటీయుసీ నేతలు.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 13/అక్షరం న్యూస్:**

గోదావరిఖని పర్యటనకు వచ్చిన నూతన సి అండ్ ఎం డి బలరాం నాయక్ ని శనివారం మర్యాదపూర్వ కంగా కలిసి పూలబోకె అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఅండ్ఎండిని కలిసిన జిఎంలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్:**



సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ని శనివారం హైదరాబాదులోని క్యాంపు కార్యాలయము లో ఆర్జీ–3 జీ.ఎం ఎన్. సుధాకరరావ, ఏఎల్పి జిఎం కే వెంకటేశ్వర్లు కలిసి ఆర్జీ–3 ఏరియాలోని భూ సేకరణకు సంబంధించిన విషయాలపై చర్చించి, గనుల ఉత్పత్తి వివరాలను తెలియపరిచారు. సి ఎం.డి స్పందిస్తూ భూ సేకరణ విషయాలపై సంబంధిత అధికారులకు తెలియపరుస్తానని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుటకు తగిన చర్యలను చేపట్టాలని సూచించారు. అనంతరం ఏ.పీ. ఏ జీ.ఎం.కే.వెంకటేశ్వర్లు కలిసి ఏ.ఎల్.పీ. గని సంబంధించిన వివరాలను తెలియజేశారు. వారితోపాటు ప్రాజెక్ట్ అధికారి కే. నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్. వెంకటరమణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ. లక్ష్మీనారాయణ లతోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## నేటి పొదుపే భావితరాలకు మలుపు

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ జనవరి 13 అక్షరం న్యూస్/**



అమీనాబాద్ గ్రామంలో సూర్యో దయ శ్రమ శక్తి సంఘం 15వ వార్షిక మహాసభ గ్రామంలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు జన్ను నరేష్ మాట్లాడుతూ ఈ సంఘం 2009 ప్రారంభం చేస్తూ ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలనే నిర్ణయంతో భవిష్యత్తులో ఎవరిమీద ఆధారపడకుండా పొదుపుచేస్తూ 15 లక్షల రూపాయలతో నడుస్తున్నది ప్రతి ఒక్కరూ నేడు పొదుపు చేస్తే భవిష్యత్తులో ఎవరివి మీద ఆధారపడకుండా ధైర్యంగా జీవించొచ్చు కాబట్టి ప్రతి ఒక్కరు పొదుపు చేయాలని ఆలోచనలతో ఈ సంఘం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో సంఘ మాజీ ఉపాధ్యక్షులు అయిత రామ్మోహన్ నూతన ఉపాధ్యక్షులు రవికుమార్ ఆడిటర్ జన్ను స్వామి, రాజు సౌర రమేష్ కుమార్ రమేష్ రాములు రఘు సందీప్ మహేష్ వెంకన్న నరసయ్య సూరయ్య బిక్షపతి లింగయ్య తిరుపతి అశోక్ సాదయ్య తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 13:**

వికసిత్ భారత సంకల్ప యాత్రలో భాగంగా నిరుపేదలతో పాటు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొల్లపల్లి మంజుల అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా మండలంలోని కోమల్ల గ్రామంలో డ్రోన్ ద్వారా పురుగుల మందు పిచికారి చేసే కార్యక్రమాన్ని సర్పంచ్ తో పాటు పలువురు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సెం ట్రల్ బ్యాంకు అధికారి వేణుమాదవ్, బీజేపి నాయకులు మంద వెంకటేష్, వల్లాల ఉపేందర్, నరేష్, శ్రీనివాస్, ముప్పిడి అ నిల్ పాల్గొన్నారు.

## 14 నుంచిజిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

**జ్యోతి నగర్ జనవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా స్థాయి జూనియర్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు ఈనెల 14న ఉదయం 9 గంటలకు గోదావరిఖని ప్రభుత్వ పీజీ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని పెద్దపల్లి జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి భాష బోయిన వాసు తెలిపారు. ఈ పోటీలకు ఆసక్తి గల క్రీడాకారులు 01/01/2016 తర్వాత జన్మించి వారు అర్హులు అని తెలిపారు. మిగతా వివరాల కోసంభాషబోయిన వాసు సాఫ్ట్ బాల్ నిర్వహణ కార్యదర్శి 8919885111 నందు సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు.

## బాధిత ఫోటోగ్రాఫర్ కు క్వింటా బియ్యం వితరణ

**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం/ జనవరి 13 అక్షరం న్యూస్/**



మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ కందుల నరేష్ తల్లి కందుల రమణమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఖానాపురం మండల ఫోటో అండ్ విడియో గ్రాఫర్స్ యూనియన్ నాయకులు రమణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. బాధిత ఫోటోగ్రాఫర్ నరేష్ ను పరామర్శించి క్వింటా బియ్యం సహాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు భయ్యా శ్యామ్ , తడుగుల స్వామి ,తూడి కోటేశ్వర్,తూడి కుమారస్వామి, మారబైన రాజేందర్ , మొగుళ్ల నాగరాజు, బత్తిని రమేష్ ,కత్తం సాయి కుమార్ ,బానోతు శ్రీను ,ఎస్.కె ఫరీద్ , ఆకుల శ్రీను గౌడ్ , ఓర్సు రాజు ,అల్వాల శ్రీను,పోల్సాని రవి ,కల్లెపు రాజు ,జనగం ప్రవీణ్ ,జాడి కిరణ్ ,జాడి వెంకటేష్ ,చెన్నూరి శ్రీనివాస్ ,జనగాం రమేష్ , చిలువేరు రాజేష్ ,దుర్గం సతీష్ ,రామ టెంకి కార్తీక్ సభ్యులు పాల్గోన్నారు.

# ఎంజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా కనుకు

**ప్రధాన కార్యదర్శిగా గుణ సురేష్, కోశాధికారిగా సంపత్ ఏకగ్రీవం..**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/జనవరి 13/అక్షరం న్యూస్ :

మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా కనుకు వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ) ఎన్నికయ్యారని శనివారం తెలిపారు. కొత్తగూడెంలో జరిగిన జిల్లా ప్రథమ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడి గుణ సురేష్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా వాసాల సంపత్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొమ్మెర ముత్యం (వీ6 ఛానల్), దాట్ల రవీందర్ (సాక్షి టీవీ), కనుకు రమేష్, కోండ్రు శ్రీనివాస్ (మనం), పులిగుజ్జు వసంత్, జాయింట్ సెక్రటరీలుగా మెలుగూరి సందీప్, అరికెల వేణు (ఆంధ్రప్రభ), కొడారి వెంకటేశ్వర్లు(నవతెలంగాణ), తంబర్ల పుల్లారావు(ఐన్యూస్), తాండూరి శేఖర్, కొండా జంపన్న, కార్యవర్గ సభ్యులు అనుమలగుర్తి అబ్బురాం(ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), ఇల్లెందుల దుర్గా(నమస్తే తెలంగాణ), రాజశేఖర్, బరిగెల భూపేష్, బండారి శేఖర్, సరికొండ ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

### ఎంజేఎఫ్ కొత్తగూడెం డివిజన్ కమిటీ ఎన్నిక :

ఎంజేఎఫ్ కొత్తగూడెం డివిజన్ కమిటీ అధ్యక్షునిగా వాసాల శేఖర్ (సాక్షి) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తాండ్ర రాజ్‌కుమార్ (సూర్య), కోశాధికారిగా భాగం విద్యాసాగర్ (ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షులుగా అంతడుగుల రాజశేఖర్ (సాక్షి), బరిగెల భూపేష్, చాపలమడుగు నర్సింహారావు, ఉప్పరి రాంచందర్, జాయింట్ సెక్రటరీగా చదలవాడ సూరి తదితరులు ఎన్నికయ్యారు.

### మణుగూరు డివిజన్ కమిటీ :

ఎంజేఎఫ్ మణుగూరు డివిజన్ కమిటీ అధ్యక్షునిగా కొడారి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కనుకు రమేష్, గద్దల ఏడుకొండలు, ఇల్లెందుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా పొడుతూరి ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా ములకలపల్లి గోపినాథ్, బచ్చలకూర వెంకట్, గారపాటి సుధాకర్, కోశాధికారిగా మచ్చా సురేష్, ప్రచార కార్యదర్శిగా గొల్లపల్లి నరేష్, కార్యవర్గ సభ్యులుగా తోకల మోహన్‌రావు, మచ్చా ఫ ృథ్వీ, దానూరి శ్రీనివాస్, అవులూరి వంశీ, సత్రంపల్లి సారయ్య, లంజపల్లి ముత్యాలరావు, శంకర్, సాయికుమార్, నర్సింహారావులు ఎన్నికయ్యారు.

### భద్రాచలం డివిజన్ కమిటీ :

భద్రాచలం డివిజన్ అధ్యక్షులుగా పులిగుజ్జు వసంతరావు ఎన్నికయ్యారు. సెక్రటరీగా అరికెల వేణు, కోశాధికారిగా కొమ్ము శ్రీనులను ఎన్నుకున్నారు.

### ఇల్లెందు డివిజన్ కమిటీ:

ఎంజేఎఫ్ ఇల్లెందు డివిజన్ కమిటీ కన్వీనర్‌గా బొమ్మెర ముత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మినీ మేడారం అగ్రంపాడు సమ్మక్క సారక్క అభివృద్ధికై 59.64లక్షల నిదులు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవకు దక్కిన ఫలితం
- అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.59.65 లక్షలు మంజూరు
- మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ తో కలిసి ముఖ్యమంత్రి కి జాతర విశిష్టతను విన్నవించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి
- నిధులు విడుదల చేస్తూ వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు
- అంగరంగ వైభవంగా మినీ మేడారం జాతరకు రంగం సిద్ధం
- సీఎం రేవంత్ రెడ్డి కి, దేవాదాయ శాఖమాత్యులు శ్రీమతి కొండ సురేఖ కు కృతజ్ఞతలు తెలిపిన పరకాల ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే చొరవకు హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :అగ్రంపహాడ్ మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర ఇంతవరకు జరగని విధంగా ఈసారి అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు రంగం సిద్ధమైంది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో

హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ లో భక్తుల సౌకర్యార్థం లిసమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.59.65లక్షల నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం %+.నా.≡.చీశీ%.2 ను విడుదల చేసి ఉత్తర్వులు జారీ చేశారు.లి జాతర నిర్వహణకు సంబంధించి గత నెల డిసెంబర్ 23న అగ్రంపహాడ్ లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల దగ్గర జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశం సత్ఫలితాన్నిచ్చింది.

జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుధ్యంతో పాటు రోడ్లు ఇతర వసతుల ఏర్పాట్లకు రూ.59.65 లక్షల నిధులు అవసరమని గుర్తించారు. జాతర అంశంపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పట్టుబట్టారు. జాతర విశిష్టతను దేవాదాయ, అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ తో కలిసి ముఖ్యమంత్రి కి విన్నవించి అభ్యర్థించి నిధులను రాబట్టారు. ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు ములుగు జిల్లాలోని మేడారం జాతరతో పాటు ఏకకాలంలో నిర్వహించే అగ్రంపహాడ్‌లోని మినీ-మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు చేయనున్నట్లు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలియజేశారు. తన విజ్ఞప్తికి స్పందించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ కు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపాడు. ఈ నిధులతో జాతర భక్తులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించాడు. తెలంగాణ రాష్ట్రంలో మినీ మేడారం జాతరగా జరిగే ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ ఇతర జిల్లా నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

# గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యం ఇవ్వాలి

- పేదలకోసం 'గృహలక్ష్మి' తెచ్చిన కేసీఆర్ ప్రభుత్వం.
- ఈ పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ సర్కారు..
- సొంతింటి కల తీరదేమోనన్న బెంగతో గృహలక్ష్మి లబ్ధిదారులు.
- గృహలక్ష్మి లబ్ధిదారులకు అండగా ఉంట.
- లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోర్టులో పిటిషన్ దాఖలు..
- నిర్మాణం చేపట్టిన 453 (వరంగల్ - 408 ,హనుమకొండ - 45) ఇండ్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి కోర్టు సూచన.. మిగతా లబ్ధిదారులను కూడా పునః పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశం
- ఉన్నతాధికారుల ఆదేశాలతో గ్రామంలో గృహలక్ష్మి ఇండ్ల పరిశీలనలో అధికారులు.



హన్మకొండ జిల్లా /నక్కల గుట్ట /అక్షరం న్యూస్ : పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని, ఈ పథకాన్ని కొనసాగించాలని లేదంటే ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే అందులో గృహలక్ష్మి లబ్ధిదారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉండి వారి పక్షాన పోరాడతానని తెలిపాడు. పరకాల నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకంలో 3000 (హనుమకొండ జిల్లా.1605, వరంగల్ జిల్లా.1395) మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపాడు.ఇప్పటికే ఇండ్ల నిర్మాణం కూడా చెప్పటడం జరిగిందని పేర్కొన్నాడు. ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని లబ్ధిదారుల పక్షాన హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో లబ్ధిదారుల పక్షాన కోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలుపాడు.

కోర్టు నుండి సానుకూలంగా స్పందన వచ్చిందని, పేదవారు గత ప్రభుత్వం అందించిన గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మాణం చేపడితే మీరు రద్దు చేస్తే ఎలా అని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని తెలిపారు. వెంటనే గృహలక్ష్మి పథకంలో పరకాల నియోజకవర్గంలో 3000 మంది లబ్ధిదారుల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టిన సుమారు 500 మందికి వెంటనే బిల్లు చెల్లించాలని,అదేవిధంగా మిగతా లబ్ధిదారులను కూడా పునః పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు కోర్టు ఆదేశించిందని తెలిపాడు.ఏది ఏమైనా గృహలక్ష్మి లబ్ధిదారులకు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటానని చల్లా ధర్మారెడ్డి అన్నాడు.

# ముందస్తుగా భోగి మంటలు వేసిన తెలంగాణ ఉద్యమకారులు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 13(అక్షరం న్యూస్) శనివారం

ఓదెల మండలంలో నీ కొలనూరు గ్రామంలో ముందస్తు భోగి సంబరాలు జరుపుకున్నా తెలగాణ ఉద్యమ కారులు భోగి మంటలు వేసి భోగి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అనగానే పిండి వంటలు బసవన్న గంగిరెద్దుల ఆటలు కోడిపందాల ఆటలు హరిదాసు కీర్తనలతో వాటితో నిండుగా హరివిల్లులు తో పల్లెల్లో సంబరాలు జరుపుకునే పండుగని మండలంలోని ప్రజలందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు అన్నారు అదేవిధంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మొన్న అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల కష్టాన్ని గుర్తించిన రేవంత్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలియజేయటం జరిగింది.తెలంగాణ ఏర్పడి 10 సం" ఐనా కూడా చాలా మంది ఉద్యమ కారులకి న్యాయం జరగలేదు అని.... పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రతి సభలో ఉద్యమ కారులను అందరినీ గుర్తించి అన్ని సంక్షేమ పథకాలలో క్రియా శిలకంగా పని చేసిన ఉద్యమ కారులను గుర్తించి గౌరవం ఇస్తానని చెప్పారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ , కర్రే లక్ష్మారెడ్డి, కర్క మోహన్ రెడ్డి,కొల్లూరి రాజేశం, సతురి రాజేశం, అమ్ముల శేంకర్, మాటేటి శెంకర్, బండారి చంద్రయ్య, కందుల సదా శివ, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, దొడ్ల బాబురావు, పెద్దిరెడ్డి భాగువన్ రెడ్డి, వేల్పుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పి పార్టీ జెండా ఎగురవేస్తాం

- గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి....
- బీఎస్పీ జిల్లా నూతన కమిటీ నియామకంలో బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ : యెర్రా కామేష్



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.13/ అక్షరం న్యూస్‌బీ గ్రామస్థాయి నుంచి బీఎస్పీ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ సూచించారు. పట్టణంలోని వర్తకసంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నడిపింటి మధు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో జరగనున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పి పార్టీ జెండా ఎగురవేస్తమని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీఎస్పి పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగడమే పనిగా పెట్టుకున్నట్లు చెప్పారు . డబ్బు ఓటు బ్యాంకు రాజకీయాలు కులాలను మతాలను విడదీస్తూ వారి మధ్య కుమ్ములాటలు పెట్టి రాజ్యాధికారాన్ని సాధించడం పార్టీ సిద్ధాంతం కాదని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచి వాటి ద్వారా ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యమని అన్నారు .బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తు రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేయడంలో సఫలీకృతమయ్యామని, అతి తక్కువ సమయంలో ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. రానున్న కాలంలో బీఎస్పీ పార్టీకి అద్భుతమైన అవకాశాలు రానున్నాయని నిజమైన కార్యకర్తలు పార్టీ కోసం పనిచేసిన వారికి కచ్చితంగా సముచితమైన స్థానం దక్కుతుందని అన్నారు .చిన్నచిన్న పొరపాట్లు ఆటుపోట్లు సహజమని వాటిని తట్టుకుని నిలబడ్డప్పుడే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని తెలిపారు.

తదనంతరం నూతన జిల్లా కమిటీని నియమించారు. జిల్లా ఉపాధ్యక్షుడుగా సిద్ధార్థ పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బూర్గుల కరుణాకర్, జిల్లా కోశాధికారిగా గాడిద దామోదరు, జిల్లా కార్యదర్శి కేసుపాక కృష్ణ, సహాయ కార్యదర్శిగా భాగవతపు సతీష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగుల రవికుమార్ లను నియమించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జులు తాడికల శివకుమార్, నల్లగట్ల రఘు, జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్వారుల్లో గోదాదేవీ ఒకరు

**పన్నిద్దరాళ్వారుల్లో ఆమెది ప్రత్యేకస్థానం**

తిరుమల,జనవరి13అక్షరం న్యూస్ :

ఆళ్వారులు అనగా భగవత్ సేవలో నిమగ్నమై సేవచేస్తున్న వారని అర్థం. ఆళ్వారులు పన్నెండు మంది, వీరినే 'పన్నిద్దాళ్వారుల'ని కూడా అంటారు. వీరిలో అన్ని కులాల వారు ఉన్నారు. ఏ కులము వారైనా.. వారి భక్తి మార్గానికి, పాండిత్యానికి ప్రజలు వశులైనారు. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నారు. ఆమె పేరే ఆండాళ్ లేదా గోదాదేవి. ఆమె గానం చేసిందే తిరుప్పావై. గోదాదేవి కూడా ఆళ్వార్‌గా ప్రసిద్ధిచెందారు. ఆమె పరమభక్తురాలు. రంగనాథుడిని తన భర్తగా ఎంచుకుని అతడినే వివాహంచేసుకుని భగవంతుడి సేవలో లీనమయ్యింది. శ్రీరంగనాథుని రూపరేఖా విలాసాలను తండ్రి ద్వారా విన్న ఆండాళ్.. ఆ స్వామినే తన ప్రాణనాథునిగా పొందాలని నిశ్చయించుకుంది. ద్వాపర యుగంలో.. గోపికలు శ్రీ కృష్ణునిపై భక్తితో, అతడినే భర్తగా పొందదలచి 'కాత్యాయనీ వ్రతం' చేసి తరించారు. గోదాదేవి కూడా అదే వ్రతాన్ని కృష్ణుడిని భర్తగా పొందదలచి, శ్రీవిల్లి పుత్తూరునే గోకులంగా, తోటి చెలికత్తెలను గోపికలుగా, తనూ ఒక గోపికగా, అక్కడి రంగనాథుడినే తన నాథుడిగా భావించి మార్గశీర్షమాసంలో.. ముప్ఫయ్ రోజులు.. నిత్యం ఒక పాశురం ను స్వామికి నివేదించి వ్రతసమాప్తి చేసింది. చివరి రోజున 'భోగి పండు'గ నాడు ఆండాళ్ శ్రీరంగనాథునితో వివాహం జరుగుతుంది. ఈ తిరుప్పావై గ్రంథం సర్వవేదాలకు మూలం అంటారు. ఆండాళ్ భూదేవి అవతారమని అంటారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కామంచికల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ దంపతులు...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 13/ అక్షరం న్యూస్:/

ప్రజలందరికి కామంచికల్ మాజీ సర్పంచ్ దంపతులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరాభిమాని యాదల లింగయ్య హైమావతి దంపతులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నన్నాని తెలిపారు. భోగి సంక్రాంతి కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని ప్రజలందరికీ సంక్షేమ పలాలు అందుతాయి వారు తెలిపారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు...

**సిపిఐ జిల్లా నాయకులు కమలాకర్**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి13/ అక్షరం న్యూస్ :/

ఖమ్మం జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని ఖమ్మం జిల్లా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 13/ అక్షరం న్యూస్:/

ప్రజలందరికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నన్నాని తెలిపారు. భోగి సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## మనుమరాలితో మధుర క్షణాలు....పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 13 /అక్షరం న్యూస్ :/

మొన్నటి వరకు ఎన్నికలు వాటిలో గెలవడం..ఆపై మంత్రి కావడం... నిత్యం జనాల రద్దీతో బిజీబిజీగా ఉన్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాస్త ఆటవిడుపు తీసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్ సందర్శనకు వెళ్లిన ఆయన ఇదిగో ఇలా మనమరాలు మైరారెడ్డితో మధుర క్షణా లను ఆస్వాదిస్తున్నారు. దాదాపు నాలుగేళ్ల క్రితం వివాహమైన తన కుమారుడు హర్షారెడ్డి సోమారెడ్డి దంపతులు ఆరు నెలల క్రితం ఓ చిన్నారికి జన్మనిచ్చారు. ఆ పాపతో దుబాయ్ బీచ్‌లో తాత చేస్తున్న ఎంజాయ్ మెంట్ తాలూకు దృశ్యాన్ని ఇక్కడ చూడవచ్చు.

## పొంగులేటి విజయ ప్రస్థాన ప్రత్యేక వీడియోను ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 13/ అక్షరం న్యూస్ :/

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయ ప్రస్థానంపై రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ 'శీనన్న శపథం' శీర్షికతో రూపొందించిన ప్రత్యేక వీడియోను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం జనం మధ్య ఉండే పొంగులేటిపై కొన్నేళ్లుగా జరిగిన రాజకీయ కుట్రలు వాటిని ఆయన అధిగమించి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన తీరును మెండెం కిరణ్ కుమార్ చక్కగా విశ్లేషించి చూపారని అభినందించారు. శీనన్నను అభిమానించే ప్రతి ఒక్కరూ మెచ్చేలా ఈ వీడియో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది మల్లారెడ్డి ఏనుగు వెంకట్ రెడ్డి ప్రతాపనేని రఘు లింగయ్య పాల్గొన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 13(అక్షరం న్యూస్):

దివంగత కాంగ్రెస్ నాయకుడు అడ్డగట్ల కృష్ణమూర్తి 61 వ జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మల లింగమూర్తి, పొన్నాల మురళి,కసగొన సంపత్ బోల్లంపలి రాజు, అంబల రాజ్ కుమార్,బొంతల రాజు, కిట్టు, మట్ల చలపతి, చల్లురి శంకర్, చితంపెట్ట భాస్కర్, బోల్లంపల్లి ప్రకాష్, చుంచు శ్రీను తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గెలుపుకు ప్రధాన పాత్ర పోషించిన వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎంపీ ఆస్పిరేంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :టిపిసిసి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డిని వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశాడు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డిని కలవడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వేం నరేందర్ రెడ్డి ఎంతో కృషి చేశారని వేం నరేందర్ రెడ్డి పార్టీ గెలుపు కోసం ముఖ్యపాత్ర పోషించారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకి జరిగిన అన్యాయాల మీద ప్రజా సమస్యల మీద పోరాడిన వ్యక్తి అని రామకృష్ణ అన్నాడు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తమ సలహా సూచనలు తమ ఆశీర్వాదాలు కావాలని రామకృష్ణ అన్నాడు. భాగంగా తెలుగు బాప్టిస్ట్ కన్వీన్షన్ రెవ. డాక్టర్ జోసెఫ్ ప్రభాకర్, డాక్టర్ టీ సామ్, ఏం వీ లాజర్ ,బండారి మధు, నరేందర్ రెడ్డి ని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయోధ్య శ్రీరాములవారి అక్షంతల వితరణ..



హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి13(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ పట్టణంలోని 5వ వార్డు హనుమాన్ నగర్ లో శనివారం రోజున వార్డు కౌన్సిలర్ పేరుక భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో రామ జన్మభూమి ట్రస్ట్, అయోధ్య శ్రీరాములవారి అక్షంతల వితరణ కార్యక్రమంను నిర్వహించారు. కాలనీలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ రాముల వారి అక్షింతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి శ్రీ రాములవారి అక్షంతల వితరణ కార్యక్రమం చేపట్టినారు. 22వ తారీకు అయోధ్యలో శ్రీరాములవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం గురించి వివరించారు. ఆరోజు ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి శ్రీరామ జయరామ జయ జయ రామ అని నామస్మరణ చేయాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత..

ఖమ్మం/ వైరా జనవరి 13 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సత్రం బజార్ గల స్థానిక శ్రీనికేతన్ స్కూల్ నందు గత ఐదు రోజులుగ రేచర్ల రామయ్య జ్ఞాపకార్థం రేచర్ల బ్రదర్స్ మరియు సత్రంబజార్ యూత్ నిర్వహిస్తున్న సిక్స్ - సిక్స్ క్రికెట్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర మార్కుఫెడ్ మాజి వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, టీపీసీసీ సెక్రటరీ కట్ల రంగారావు, పణితి సైదులు,మందడపు రామారావు,మిట్టపల్లి నాగి, దర్నా శేఖర్, దార్ల శేఖర్, మోహన్ రెడ్డి,మచ్చా రామారావు టోర్నమెంట్ నిర్వాహకులు రేచర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని విక్టరీ బాయ్స్. 2 వైరా-12116/-, ద్వితీయ బహుమతిని ఆల్ ఆర్ వన్ ఫ్యామిలీ 8116-/ మరియు తృతీయ బహుమతిని వైరా రాయల్స్ 5116/- వారు గెలుపొందటం జరిగింది.. ఈ కార్యక్రమంలో షేక్ అంజాద్,అన్సర్,రాము,సాయి,ప్రసాద్, శ్రీకాంత్, గోపి,రాజా, సత్రం బజార్ యూత్ పాల్గొన్నారు

## కేశవపురంలో శ్రీరామ అక్షింతలు పంపిణి..



ఖమ్మం/ తల్లాడ జనవరి 13 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కేశ్వాపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామ అక్షితలు పంపిణి చేశారు. ముందుగా భక్తులు ఊరేగింపుగా అక్షితలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరంమేళాతలలతో భక్తులు ఇంటింటికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కట్టా రమాకాంత్, గ్రామ సర్పంచ్ వనిగండ్ల అలైఖ్య అశోక్,కమిటీ ప్రధాన కార్యదర్శి చావా విష్ణు, కోశాధికారి సాధం రమేష్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వనిగండ్ల మాధవరావు, గ్రామ పెద్దలు చావా నర్సింహారావు,వనిగండ్ల కోటేశ్వరరావు,కట్టా శ్రీనివాసరావు, వనిగండ్ల కృష్ణమూర్తి,పసుపులేటి గోపాలరావు, చావా తిరుమలరావు,అనిల్, వీరేందర్, రామారావు, శ్రీనివాసరావు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తకొండ జాతరకు "మహాలక్ష్మి" పథకం వర్తిస్తుంది

**ఆర్టీసీ హుజురాబాద్ డిఎం శ్రీకాంత్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 13 (అక్షరం న్యూస్):

ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు వచ్చే మహిళా భక్తులకు ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని హుజురాబాద్ డిపో మేనేజర్ ఎస్. శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హుజురాబాద్ డిపో నుండి కొత్తకొండ జాతరకు 20 బస్సులను కేటాయించి, రోజు 80 ట్రిప్పులు నడుపుతున్నట్లు స్పష్టం చేశారు. కొత్తకొండ జాతరకు వెళ్లే భక్తులకు పెద్దలకు రూ. 60, పిల్లలకు రూ. 30 టికెట్ ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జాతరకు వెళ్లే మహిళలు తమ వెంట ఆధార్ కార్డును తీసుకెళ్లి, మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొత్తకొండ జాతరలో పటిష్ట బందోబస్తు

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 13(అక్షరం న్యూస్):



కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జాతరను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదివారం నుండి మంగళవారం సాయంత్రం వరకు కొత్తకొండ జాతర పరిసర ప్రాంతాలు పోలీసుల ఆధీనంలో ఉంటుందన్నారు. సెంట్రల్ జోన్ డిసిపి భారి నేతృత్వంలో, కాజీపేట ఏసిపి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో 10 సీఐలు, 40 ఎస్ఐలు, పలువురు హెడ్‌కానిస్టేబుళ్ళు, సుమారు 400 మంది పోలీసులు, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, స్పెషల్ పార్టీ బృందాలు బందోబస్తుగా ఉంటారని తెలిపారు. ఆలయానికి చేరుకునే మార్గాల్లో చెక్ పోస్టులను,భారీ గేట్లలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తమ సిబ్బంది ఎక్కడి వారు అక్కడ అనుక్షణం దేగకన్ను వేసి ఉంటారన్నారు. ముఖ్యంగా చైన్ స్నాచర్స్, పిక్‌ప్యాకెటర్ల ను, మహిళలపై ఈవ్ టీజింగ్ ఆటకట్టించేందుకు పోలీసులు నిరంతరం జాతరలో తిరుగుతుంటారని పేర్కొన్నారు. జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు భక్తులు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా, భక్తులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరి వల్ల అయినా సమస్యలు తలెత్తినా భక్తులు తగాదాలు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న పోలీసులకు తెలియచేయాలన్నారు. ఆలయం నలువైపులా 30 సీసీ కెమెరాలు ఉంటాయని, అందువల్ల జాతర మొత్తం నిఘా నీడలో ఉంటుందని తెలిపారు. ప్రజలంతా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో వీరభద్ర స్వామి దర్శించుకోవాలన్నారు.

# పాల్వంచ ప్రాంత రూపురేఖలను మార్చుకునేందుకు కృషి చేద్దాం

- ప్రజా సేవతో పార్టీ విస్తరణకు కృషి చేయాలి....
- సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణను ముమ్మరంగా చేపట్టాలి....
- కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారు....
- ఎమ్మెల్యే కూనంనేని నాయకత్వంలో ప్రతి సమస్యను పరిష్కరించుకుందాం....
- సిపిఐ మండల, పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు : ముత్యాల విశ్వనాధం






భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి. 13/ అక్షరం న్యూస్: కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సిపిఐ మండల, పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వనాథం మాట్లాడుతూ పాల్వంచ ప్రాంతంలో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీనీ మరింత విస్తరణకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. 2024 పార్టీ సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణను ముమ్మరంగా చేపట్టాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని నాయకత్వంలో మరింత అభివృద్ధి పనులు చేపించుకొని పాల్వంచ ప్రాంత రూపురేఖలను మార్చుకునేందుకు కృషి చేద్దామని అన్నారు. నూతనంగా ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఇండ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహించి, పాలక వర్గం ఏర్పాటు చేయాలని కోరారు. 11 లక్షల ఎకరాల పోడుభూముల సమస్యను అధిగమించేందుకు దృష్టి సారించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో పట్టు సాధించాలిని, అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్ర రావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, దుర్గిరాల సుధాకర, వీ పద్మజ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మడుపు ఉపేంద్ర చారి, ఇట్టి వెంకట్రావు, జ్యోతుల రమేష్, శెట్టి చేరాలు, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, మన్యం వెంకన్న, కుర్రు రమేష్, జకరయ్య, రవి, కిరణ్, ఎస్.కె. పాషా, సంఘమిత్ర, పద్మ, లక్ష్మి, బిక్కులాల్, వేములపల్లి శ్రీను, లావుడియా చందూలాల్, చంచలపురి శ్రీను, బానోత్ రంజిత్, నెల్లూరి సతీష్, బాదే చెన్నయ్య, సారయ్య, జక్కుల లింగేశ్వర్, ఎర్రగడ్డ ప్రభాకర్, వెంకటేశ్వర్లు,సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు బయలుదేరిన పట్టణ ప్రజలు

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ
- అదనపు బస్సులు నడుతుపున్న ఆర్టీసీ
- తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు
- బోసిపోతున్న జంటనగరాలు



హైదరాబాద్,జనవరి13 (అక్షరం న్యూస్:

సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ వాసులు సొంతూళ్లకు బయలుదేరారు. దీంతో నగగరాలు ఖాళీ అవుతున్నాయి. ఈ క్రమంలో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో రద్దీగా మారింది. ప్రయాణికులు టికెట్ల కోసం గంటల తరబడి కౌంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించేందుకు రైల్వే అధికారులు అదనంగా మరికొన్ని టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకుని వచ్చారు. అందుకుతగ్గట్లుగా సిబ్బందిని కూడా పెంచారు. రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రైల్వే పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. రైళ్ల రాకపోకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలిపేందుకు అదనంగా మరికొంతమంది అధికారులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళుతుండడంతో హైదరాబాద్ ఖాళీ అవుతోంది. శుక్రవారం వేకువజామున కూడా వందలాది వాహనాల్లో పలువురు తమ సొంతూళ్లకు

బయలుదేరారు. శనివారం కూడా రద్దీ కొనసాగింది. యధావిదిగానే బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ కనిపించింది. తెలంగాణ పల్లెలకు వెళ్లేవారు వివిధ రూట్లలో బయలు దేరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరవాసులు పల్లెబాట పడుతున్నారు. దీంతో పండుగకు ఊరెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ నుంచి ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై శనివారం వేకువ జామున భారీగా వాహనాలు నిలిచిపోయాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు రెండు కిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. టోల్ ప్లాజా వద్ద పది గేట్లు తెరిచినా వాహనాల రద్దీ తగ్గలేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్లన్నీ బుకింగ్ అయ్యాయి. దూర ప్రాంత రెగ్యులర్ రైళ్లలో రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు పూర్తవడంతో పాటు అదనపు ఛార్జీలతో నడిపే ప్రత్యేక రైళ్లలో సీట్లు నిండిపోయాయి. వీటిలో చాలా రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ పరిమితి కూడా దాటిపోయింది. బెర్తు, సీటు దొరక్కపోయినా.. నిల్చొనైనా వెళ్దామనుకున్నా టికెట్లు బుక్ చేసుకునే పరిస్థితి లేదు. దీంతో సంక్రాంతికి సొంతూరుకు వెళ్లడమెలా అని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. సికింద్రాబాద్ తోపాటు కాచిగూడ, నాంపల్లి స్టేషన్లు సంక్రాంతికి ఊళ్లకు వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.



# అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

### హెచ్చరించిన జిల్లా అధికారులు

విజయవాడ,జనవరి13అక్షరం న్యూస్:

సంక్రాంతి పండుగలకు దూరప్రాంతాల ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా సహకరించాలని అధికారులు ప్రైవేట్ బస్సు ట్రావెల్స్ ఏజెంట్లను కోరారు. సంక్రాంతి రద్దీని చూపి ప్రైవేట్ బస్సు ట్రావెల్ ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా 14,15 16, 17 తేదీల్లో ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉంటాయన్నారు. రద్దీని సాకుగా చూపి అధిక ధరలు వసూలు చేసినా, అనుమతిలేని, కండీషన్‌లో లేని వాహనాలు నడిపినా, ఎక్కువ చార్జీలు వసూలు చేసినా మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రవాణా శాఖ తరఫున ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్ ఏర్పాటు చేసి ప్రధాన కూడళ్లయిన పొట్టిపాడు టోల్‌ప్లాజా, కీసర టోల్ ప్లాజా, వారధి, గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద గట్టి నిఘా ఉంచి నిబంధనలు ఉల్లంఘించే బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు.



# ఊరంతా సంక్రాంతి



హైదరాబాద్,జనవరి13 అక్షరం న్యూస్:

సంక్రాంతితో పల్లెల్లో జనాల రాకతో కళకళలాడుతున్నాయి. ఎపిలోని పల్లెల్లో ఆడపడచుల రాకతో పల్లెల్లో సందడి వాతావవరణం నెలకొంది. ఈ క్రమంలో ఇంకా కొందరు తమ స్వస్థలాలకు వెడుతూనే ఉన్నారు. జిల్లాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. ఊరూరా ఆకట్టుకునే ముగ్గులు...గ్రామాల్లో గంగిరెద్దుల సందడి...పిండివంటల వాసనలు పల్లెల్లో ప్రకృతి అందాలు మత్తెక్కించేలా ఉన్నాయి. పండుగకు తోడుగా వరుస సెలవులు రావడంతో ప్రజలం తా తమ స్వస్థలాలకు బయలుదేరారు. పండగవేళ సొంతూరులో ఉండాలన్న ఆనందంలో ప్రజలంతా బయలుదేరడంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. దాదాపుగా అందరూ సెలవుల్లో ఉన్నట్లుగానే ఉన్నారు. భోగి,. సంక్రాంతి,కనుమ రోజులు వరుసగా సెలవులు రావడంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు మూడు రోజులు వరుసగా సెలవులు కలిసి వస్తున్నాయి. సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లి వచ్చేందుకు సెలవులు అనువుగా ఉండడంతో.. అంతా ఊరి బాట పట్టారు.. గతానికి భిన్నంగా ఉభయతెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా సర్వీసులు నడుపుతోంది. తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం కలసి వస్తోంది. అయితే ప్రైవేట్ ట్రావెల్స్ వాళ్లు ఛార్జీల పేరుతో దోపిడీకి పాల్పడడం మాత్రం ఆగలేదు. ఇదే అదనుగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇకపోతే ప్రైవేట్ విమానాల ఛార్జీలు కూడా ఆకాశాన్నం టాయి. హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విజయవాడ, విశాఖ పట్టణం వెళ్లాలనుకున్న వారికి చుక్కలు చూపిస్తున్నారు. భోగి, మకర, కనుమ సంక్రాంతి పండుగల సందర్భంగా కళాశాలలు, పాఠశాలలకు ప్రభుత్వం ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. , ఆది,సోమవారాలు పండగ కావడంతో సెలవులు పోయాయాన్న బాధలో ఉద్యోగులు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగ రీత్యా స్థిర నివాసం ఉంటున్న వారు, ఉన్నత విద్య అభ్యసించేందుకు హైదరాబాద్ లో ఉంటున్న యువతీ యువకులు పండుగల సందర్భంగా తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. ఈ సందర్భం గా హైదరాబాద్‌లో బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. పండుగకు పది రోజుల ముందుగానే రిజర్వేషన్లు చేసుకున్నారు. బస్సుల్లో సీట్లు దొరకక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తుండగా.. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ట్రావెల్స్ వారు ఇష్టానుసారంగా టికెట్ రేట్లు పెంచి ప్రయాణికుల నుంచి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు గుంటూరు, కాకినాడ, నెల్లూరు,విశాఖ,శ్రీకాకుళం తదితర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు. డిపోల పరిధిలో ఆయా గ్రామాలకు ప్రయాణికులను తరలించేందుకు బస్సులను సిద్ధంగా ఉంచామని.. ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు బస్సు సమకూరుస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజల ఆదుర్దాను ప్రైవేటు ట్రావెల్స్‌వారు తమకు అనుకూలంగా మార్చుకొని భారీ ఎత్తున దోపిడీ చేస్తున్నారు. కొన్ని రూట్లలో టిక్కెట్ కంటే మూడు రెట్లు ధరలు పెంచేశారు. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబం పండుగకు వూరు వెళ్లి రావాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోంది. విశాఖపట్నం లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాంటే రాను పోను బస్సుల్లో రూ.15వేల వరకు వదిలించుకోవాల్సిందే. చాలీచాలని వేతనాలతో నగరంలో బతికే చాలా కుటుంబాలు ఈ టిక్కెట్ల ధరలు భరించలేక అసలు సంక్రాంతికి ఊరెళ్లడం మానుకు నే పరిస్థితి నెలకొంది. అటు రాయలసీమ జిల్లాలకు వెళ్లాలన్నా ఇదే తీరు. అడ్డగోలుగా భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. మూడు నాలుగురోజుల నుంచే తమ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఆర్టీసీ కూడా

ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. చాలామంది ట్రావెల్స్ నిర్వాహకులు సీట్లను బ్లాక్ చేసి మూడింతలు, నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బస్సుల టిక్కెట్లు విక్రయించే పోర్టళ్లకు ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. అప్పటికప్పుడు ఇవి అడ్డగోలుగా ధరలు పెంచి విక్రయిస్తున్నాయి. వారాంతం కోసం ముందే పెద్దఎత్తున టిక్కెట్ల ధరలు పెంచి సీట్లను విక్రయించడానికి పక్కా ప్రణాళిక రూపకల్పన జరిగిపోయింది. బహిరంగంగా దోపిడీ చేస్తున్నా సరే.. సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లైనా లేకపోవడం గమనార్హం. భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు బాగా కలిసొచ్చినట్లైంది. జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులంతా గురువారమే స్వగ్రామాలు, ప్రాంతాలకు బయలు దేరారు. దీంతో ప్రధాన రాహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. మసంక్రాతి పండుగ సందర్భంగా ప్రజలను వివిధ ప్రాంతాలకు తరలించేందుకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు డిపోల వారీగా అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. జిల్లాలకు చెందిన బస్సులు హైదరాబాద్ నుంచి ఆంధ్రాప్రాంతానికి కూడా నడుపుతున్నారు. కాకినాడ, కడప, అనంతపురం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, రాజోలు ప్రాంతాలకు నడుపుతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు ఈ బస్సుల్లో తమ స్వస్థలాలకు వచ్చేందుకు వీలుగా ఉండనున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్‌తో పాటు పల్లెలకు కూడా రద్దీని బట్టి అప్పటికప్పుడు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసారు. గత సంక్రాంతి పండగకు ఆర్టీసీకి గణనీయంగా ఆదాయం సమకూరింది.

# భోగిమంటల ప్రత్యేకతే వేరు

• భోగిభాగ్యాల కోసం ప్రత్యేక పూజలు

హైదరాబాద్,జనవరి13 (అక్షరం న్యూస్:

మన సంస్కృతిలో ప్రతి పండుగ సారాంశం ఇతరుల మేలు కోరడమే. పంటలు ఇళ్లకు చేరే కాలంలో వచ్చే సంక్రాంతి కూడా అలాంటిదే. రైతులు తమ పొలంలో పని చేసిన కూలీలకు, అవసరార్థులకు తోచినంత ధాన్యం ఆత్మీయంగా దానం చేస్తారు. ఈ సయయంలోనే ఊరూరా తిరిగే హరిదాసులు, గంగిరెద్దులవాళ్లు, బుడబుక్కలవాళ్లకూ ఎంతో కొంత సమర్పించుకుంటారు. సంక్రాంతి సంబరం నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. తొలిరోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ, నాలుగో రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. మొదటి రోజున భోగి. శ్రీ రంగనాథుడు గోదాదేవిని వివాహం చేసుకుని భోగభాగ్యాలు ప్రసాదించినందున 'భోగి' ఏర్పడిందనేది ప్రసిద్ధం. భోగి నాడు తెల్లవారుజామునే భోగిపిడకలతో మంటలు వేసి.. ఇంట్లోని పనికిరాని సామాన్లు ఆ మంటలో వేస్తారు. పాత పీడలు తొలగిపోయి నూతనత్వానికి స్వాగతం పలకడం ఇందులోని అంతరార్థం. అదేరోజు సాయంత్రం పిల్లలకు భోగిపండ్లు పోస్తారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగుపళ్లను తలపై నుంచి పోయడం ద్వారా చిన్నారులకు శ్రీమన్నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు. వ్యవసాయంతో ముడిపడిన నాలుగు రోజుల పండుగ సంక్రాంతి. పాడిపంటలకు, మనుషులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. సంక్రాంతి పండుగ రైతన్నకు సంబంధించినదిగా గుర్తించాలి. పంటలు చేతికొచ్చిన వేళ.. ప్రతి పల్లె మురిసిపోతుంది. ఇళ్ల ముందు రంగవల్లులు, ఇంటి లోపల పిండివంటలు,



ఆకాశంలో గాలిపటాలు, బసవన్నల ఆటలు, హరిదాసుల పాటలు.. సంక్రాంతి సంరంభం అంతాఇంతా కాదు. సత్యనిష్ట మానవ ధర్మంగా ఉండాలి. మానవులు తమ ధర్మం ఆచరించాలని ఆర్షవాక్కు. ఎలాంటి వాయిదాలకూ ఆస్కారం ఇవ్వకుండా దైవ, ధర్మకార్యాలు ఆచరించాలి. రెండో రోజు సంక్రాంతి. ప్రతి లోగిలి ధాన్యరాసులతో తులతూగాలని కోరుకునే పండుగ ఇది. కొన్ని ప్రాంతాల్లో గౌరీదేవిని పూజించి పసుపు, కుంకుమలు ముత్తైదువులకు ఇచ్చే సంప్రదాయం ఉంది. ఈ రోజున ప్రతి లోగిలి ముగ్గులతో కళకళలాడుతుంది. తమ ఇంట్లో పాడిపంటలు సమృద్ధిగా కొలువుదీరాలని కోరుతూ పాలు పొంగిస్తుంటారు. ఇంటి లోపల ప్రధాన ద్వారానికి ఎదుట ఆవు పిడకలు పేర్చి.. వాటిపై మట్టి పాత్రలో పాలు తీసుకుని ఉంచుతారు. పాలు పొంగిన తర్వాత.. ఆ పాలతో పాయసం చేసుకుని భగవంతు నికి నివేదన చేస్తారు. మూడో రోజైన కనుమ కర్షకుల పండుగ. పశు వుల కొట్టాలను శుభ్రం చేస్తారు. పశువుల ను అందంగా అలంకరించి పూజిస్తారు. పశువుల పాకలోనే పొంగలి వండి భగవంతుడికి నైవేద్యంగా సమర్పి స్తారు. అనంతరం ఆ పొంగలిని పొలాల్లో చల్లుతారు. ఇలా చేస్తే.. పంటలు బాగా పండుతాయని నమ్ము తారు. కనుమ మర్నాడు ముక్కనుమ జరుపుకుంటారు. ఈ రోజున కొత్తగా పెళ్లి అయిన మహిళలు 'సావిత్రి గౌరి వ్రతం ఆచరిస్తారు. అంటే బొమ్మల నోము పడతారు. ముక్కనుమ నాడు సావిత్రి గౌరి వ్రతం ఆచరించే మహిళలకు సౌభాగ్యం కలుగుతుందని విశ్వసిస్తారు.

# గోదాదేవికి కళ్యాణోత్సవాలు

**ఆండాళ్ పాశురాలే తిరుప్పావై ప్రవచనాలు**

**ముగియనున్న ధనుర్మాసోత్సవాలు**

హైదరాబాద్,జనవరి13 (అక్షరం న్యూస్:

ధనుర్మాస ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. ఆలయాల్లో నేడు గోదా కళ్యాణాలు విరివిగా జరుగుతాయి. శ్రీరంగంలో గోదా కళ్యాణానికి ఉన్నప్రత్యేకతే వేరు ఇక్కడ శనివారం గోదా కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శ్రీ వెల్లిపుత్తూరు పట్టణంలో విష్ణుచిత్తుడనే మహాభక్తుడి కుమార్తె శ్రీఆండాళ్. తల్లిదండ్రులు పెట్టిన నామం గోదా. ఆమె అయోనిజ. శ్రీకృష్ణుడంటే అపరిమితమైన భక్తి. ఎంతలా అంటే భగవానుడి కోసం గుచ్చిన మాలికలు- ఆయనకు తగినట్లు ఉన్నాయా? లేదా? అనే సందేహంతో ముందు తాను ధరించి చూసేది. ఒక రోజు విష్ణుచిత్తుడు ఆమెను భగవత్‌మాలలు ధరించి ఉన్నప్పుడు చూశాడు. తీవ్ర ఆగ్రహంతో ఆమెను దండించాడు. పెరుమాళ్లకు ఆ హారాలను పంపలేదు. ఆ రోజు రాత్రి స్వామి స్వయంగా విష్ణుచిత్తుడి కలలోకి వచ్చి, శ్రీఆండాళ్ ధరించిన మాలికలను పంపమని ఆజ్ఞాపించాడు. సాక్షాత్తు నారాయణుడినే రక్షించటానికి ప్రయత్నించిన తల్లి కాబట్టి ఆమె శ్రీఆండాళ్ అయింది. భగవంతుడిని పొందటానికి రేపల్లెలో గోపికలు చేసిన శ్రీ కాత్యాయనీ వ్రతాన్ని అనుసరిస్తూ 30 రోజులు శ్రీఆండాళ్ ఒక వ్రతాన్ని ఆచరించింది. రోజుకొక పాటను ఆశువుగా స్వామి ముందు గానం చేసింది. తన ఊరే గోకులముగా, తోటివారంతా గోపీజనముగా, స్వామి మందిరం నందనందుని భవంతిగా, తానే గోపెమ్మగా గోదా చేసిన నాదస్తుతిలోంచి వచ్చినవే పాశురాలు. ఇలా ధనుర్మాసంలో ప్రతి వైష్ణవాలయంలో పాశురాలను రోజు పఠిస్తూ పూజించి చిరకు గోదా కళ్యాణంతో ముగిస్తారు. కొన్నిచోట్ల భోగిరోజు, మరికొన్నిచోట్ల మకర సంక్రాంతి రోజు గోదా కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ధనుర్మాసోత్సవాలు ముగుస్తాయి. గోపికా బాలికలను లేపుతూ గోదాదేవి కృష్ణుడి అంతఃస్వరూపాన్ని వివరిస్తోంది. నువ్వు తప్ప మిగిలినవారందరూ స్వామి సేవకై సిద్ధపడు తున్నారు.. అని తొందరపెడుతుంది. రోజుకో పాశురంలో గోపిక అనేక విషయాలను వివరిస్తూ వస్తుంటుంది. ఆమె ఒక అలౌకికమైన స్థితిలో ఉంటుంది. కృష్ణుడి కూడా స్పందించదు. పరమయోగులకు మాత్రమే సాధ్యమయిన అలాంటి అలౌకిక స్థితిని పొందిన ఆ గోపికను నిద్ర లేవమని గోదాదేవి ప్రార్థిస్తుంది. జీవిత రహస్యాలను వివరిస్తూ- లోక విలక్షణమైన సాత్విక నిద్ర నుంచి గోపికను లేవమని గోదా దేవి ప్రార్థిస్తుంది. గోదా తొలి పాశురంలో గొల్లపడుచులకు వ్రతం గురించి వివరిస్తుంది. మార్గశిర మాసంలో యశోదమ్మ ముద్దుల తనయుడి ప్రేమను పొందటానికి అనువైన కాలమని విశదీకరిస్తుంది. రెండో పాశురంలో శ్రీకృష్ణుడి పరివారమెవరో పేర్కొంటోంది. నల్లనయ్యను పొందాలనుకున్నవారంతా ఈ వ్రతానుష్ఠానానికి యోగ్యులే.గొల్లతనం, స్త్రీత్వం, యవ్వనం, సంపదలనే భావనలేమిటో రెండో పాశురంలో శ్రీఆండాళ్ చెబుతుంది. గొల్లతనమంటే నారాయణుడు మనకిచ్చిన లక్షణాలు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా ప్రవర్తించటం శ్రీకృష్ణుడి సేవకు అంకితం కావటం యవ్వనం. శ్రీకృష్ణాగ్రహం తప్ప వేరేమి కోరకపోవటం సంపద. ఇవి ఉన్నవారంతా శ్రీకృష్ణపరివారమే. ఇక మూడో పాశురంలో వ్రతం చేయటం వల్ల కలిగే లాభాలను వివరిస్తుంది. ఈ వ్రతం వల్ల దేహాత్మాభిమానం, స్వాతంత్య భావన, పరదాస్యం, స్వరక్షణ స్వాన్వయము, బంధులోలత, విషయవిలాసాలనే ఆరు దోషాలు తొలగిపోతాయి. జ్ఞానమనే పంట పండుతుంది. నాలుగో పాశురంలో నారాయణుడికి ప్రణమిల్లే వరుణదేవుడిని వానలు కురిపించమని అభ్యర్థిస్తుంది. ఐదవ పాశురంలో అర్చామూర్తిని ఎలా పిలవాలో, ఎంతవాడై ఆలయాలల్లోకి వస్తాడో, ఏ పేర్లతో కీర్తిస్తే మన సకల పాపరాశిని పటాపంచలు చేస్తాడో, సమస్త పుణ్య ఫలాలు ప్రసాదిస్తాడో బహిర్గతం చేస్తుంది. ఆరవ పాశురంలో పదిమంది గోపికలకు బాహ్య పరిస్థితులు తెలియజేస్తూ కృష్ణానుభవానికి మేల్కొలుపుతుంది. ఏడవ పాశురంలో ఉదయం అవుతోందని తెలియజేసే పరిస్థితులను వివరిస్తూ.. తొలి గోపికను మేల్కొలుపుతుంది. ఇలా 18 పాశురాలలో కృష్ణతత్వాన్ని బోధిస్తుంది. ఇక్కడే గోదాదేవి శ్రీకృష్ణుడిలో అంతర్లీనమై పోతుంది. సన్మార్గంలో ప్రయాణించే మానవుడు మూడు అంశాలను విధిగా పాటించాలి. వీటిలో మొదటిది శ్రవణం. రెండోది మననం. మూడోది ఆచరణ. ఈ మూడింటినీ ఈ 30 పాశురాల్లో వివరించింది గోదాదేవి. పాశురాలలోని పరమార్థాన్ని విడమరుస్తూ భక్తుడికి,భగవంతుడికి ఉన్న బంధాన్ని అనుబందాన్ని గోదాదేవీ చెలికత్తల ద్వారా వివరిస్తుంది.

# ముగ్గురు మిత్రుల కథే నా సామిరంగ

• నేడు విడుదల కాబోతున్న నాగ్ మూవీ

హైదరాబాద్,జనవరి13 (అక్షరం న్యూస్:




'చాలా విరామం తర్వాత నేను నటించిన మాస్ సినిమా ఇది. నా గత చిత్రాలతో పోల్చితే యాక్షన్ ఘట్టాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సంక్రాంతి సీజన్‌లో పర్‌ఫెక్ట్ మూవీ అని చెప్పొచ్చు' అన్నారు అగ్ర హీరో నాగార్జున. ఆయన నటించిన తాజా చిత్రం 'నా సామిరంగ'. విజయ్ బిన్నీ దర్శకుడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా నాగార్జున పాత్రికేయులతో ముచ్చటిస్తూ పంచుకున్నారు. కేవలం 35 రోజుల్లోనే పూర్తయిన నా చిత్రాలు చాలానే ఉన్నాయి. 'నా సామిరంగ' 72 రోజులు పాటు షూటింగ్ జరుపుకుంది. నేను అరవై రోజుల పాటు పనిచేశాను. అయితే షూటింగ్ డేట్ మొదలుకొని రిలీజ్ డేట్ వరకు పక్కా ప్రణాళికతో వేగంగా పూర్తి చేసిన సినిమా మాత్రం ఇదే. మలయాళ మూల కథకు తెలుగు నేటివిటీకి అనుగుణంగా చాలా మార్పులు చేసి ఈ సినిమాను తెరకెక్కించాం. ముగ్గురు మిత్రుల స్నేహబంధం చుట్టూ కథ నడుస్తుంది. ఇందులో ప్రేమ, త్యాగం, నమ్మకం..ఇలా అన్ని అంశాలుంటాయి. హృదయాన్ని కదిలించే ఎమోషన్స్‌తో కూడిన అద్భుతమైన కథ అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ.. ఈ మూడు రోజుల్లో జరిగే కథ ఇది. 1980 నేపథ్యంలో నడుస్తుంది. తెరపై సంక్రాంతి పండగను చూస్తున్న అనుభూతి కలుగుతుంది. కథాంశం తగినట్లు సంక్రాంతి రోజున విడుదల కావడం ఆనందంగా ఉంది. సినిమాలో నా పాత్ర పేరు కిష్టయ్య. అతను స్నేహం కోసం ఎంతవరకైనా వెళ్తాడు. హీరోయిన్ ఆషికా రంగనాథ్‌తో నాకో ప్రేమకథ కూడా ఉంటుంది. దర్శకుడు విజయ్ బిన్నీ కొరియోగ్రాఫర్ కావడం వల్ల పాటలోనే కథను చెప్పే మంచి నేర్పు ఉంది. ఆయనలోని ఈ ప్రతిభ నచ్చే దర్శకుడిగా అవకాశమిచ్చాను. నా స్నేహితులుగా అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరిచారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. ఈ నెలాఖరులో షూటింగ్ మొదలవుతుంది. ఆ తర్వాత కొత్త దర్శకుడితో యాక్షన్ సినిమా చేయబోతున్నా. 'పఠాన్' తరహాలో సాగే డిఫరెంట్ యాక్షన్ జోనర్ చిత్రమది.

## రాచరికంలో భయపెట్టేలా సీన్స్

హైదరాబాద్,జనవరి13 (అక్షరం న్యూస్:




విజయ్ శంకర్, అప్సరా రాణి హీరోహీరోయిన్లుగా చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రూపుదిద్దుకుంటోన్న సినిమా'రాచరికం'. ఈశ్వర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గానే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌ని మేకర్స్ వదిలారు. హీరోయిన్ అప్సరా రాణి పుట్టిన రోజు జనవరి 12 సందర్భంగా ఈ సినిమా నుండి ఆమెకు సంబంధించిన స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇప్పటి వరకు గ్లామర్‌కే పరిమితమైన అప్సరా రాణికి ఇందులో అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. కాళీ మాత ఉగ్ర రూపం దాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసి ము÷-దద్దైతే ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా రాణి అలా ఉన్నారు. ఈ పోస్టర్‌తో ఒక్కసారిగా సినిమాపై అంచనాలు పెంచేశారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్ వస్తాయని చిత్రయూనిట్ అంటోంది. విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ బాష, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తోన్న ఈ సినిమాకు వెంగి సంగీతాన్ని అందిస్తుండగా.. ఆర్య సాయి కృష్ణ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం అప్సరా రాణికి సంబంధించిన ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు కూడా పాజిటివ్‌గా స్పందిస్తుండటం విశేషం.

# సైంధవ్‌పై విభిన్నాభిప్రాయాలు




## వెంకీ బెస్ట్ మూటీ అంటున్న డైరెక్టర్

హైదరాబాద్,జనవరి13 (అక్షరం న్యూస్:

విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్' సినిమా సంక్రాంతి స్పెషల్‌గా శనివారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చింది. మొదటి నుండి ఈ సినిమాపై పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. సంక్రాంతికి భారీ పోటీ ఉన్నప్పటికీ.. కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో మేకర్స్ సంక్రాంతి బరిలోకి 'సైంధవ్'ని దింపారు. ట్రైలర్‌లోనే స్టోరీ మొత్తం చెప్పేసినా.. సినిమా వెంకీ కెరీర్‌లోనే ది బెస్ట్ అని చెప్పుకునే కంటెంట్ ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను మొదటి నుండి చెబుతూ వస్తున్నారు. శైలేష్ చెప్పినట్లే.. ఈ సినిమాలో కంటెంట్ బాగుందని, వెంకటేష్ కెరీర్‌లోనే ది బెస్ట్ చిత్రం అవుతుందని.. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లు సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అవుతున్నారు. నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా 'సైంధవ్' రివ్యూస్ డిఫరెంట్‌గా చూపారు. వెంకీమామ ఇంతకు ముందు సినిమాలతో పోల్చితే.. 'సైంధవ్' బెటర్ స్టోరీ. ముఖ్యంగా రైట్స్ చాలా బాగున్నాయి. ఈ సంక్రాంతికి పైసా వసూల్ సినిమా ఇది... అంటూ ఓ నెటిజన్ ఈ సినిమాకు 5కి 3 రేటింగ్ ఇచ్చారు. కంగ్రాచ్యులేషన్స్ వెంకీమామ.. నా గుండెల్లో ఎప్పుడూ నువ్వే ఉంటావ్.. వెంకీ 75 సైంధవ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టేశామ్. థ్యాంక్యూ శైలేష్ కొలనుగారు.. అంటూ ఓ నెటిజన్ నిర్మాణ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. స్టాఫ్ అదిరింది. వెంకీమామ అదరగొట్టాడు. సెకండాఫ్‌లో ÷ట్స్ అయితే మాములుగా లేవు. ఇందులో ఉన్న ఎమోషనల్ సీన్స్‌కి ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతారు. వెంకటేష్ వన్ మ్యాన్ షో. శైలేష్ కొలను ఫ్యాన్ బాయ్ డైరెక్షన్ అంటే ఇలా ఉండాలి.. అంటూ ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. ఇప్పుడే సైంధవ్ చూశాను. యావరేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్. వెంకటేష్‌గారు చాలా బాగా చేశారు. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ చాలా బాగుంది. మొత్తంగా అయితే సినిమా వేరే లెవల్. నవాజుద్దీన్ సిద్ధిఖి ఈ సినిమాకి సర్‌ప్రైజ్ ప్యాకేజ్.. అంటూ ఓ నెటిజన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్రాంతికి వెంకటేష్ హిట్ కొట్టడం మాములే. 5 సంవత్సరాల తర్వాత మళ్లీ సంక్రాంతికి వచ్చాడు.. హిట్ కొట్టాడు. శైలేష్ కొలను ఈ వెంకీ 75తో మళ్లీ వెంకటేష్‌లోని మాస్ చూపించావ్. డిజప్పాయింటింగ్ యాక్షన్ థ్రిల్లర్ అంటూ ఓ నెటిజన్ 2.75 రేటింగ్ ఇచ్చారు. అంతేకాదు ఈ సినిమాకు పాజిటివ్, నెగిటివ్స్ ఏంటో కూడా చెప్పుకొచ్చారు. వెంకటేష్ అభినయం, కొన్ని యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకు ప్లస్‌లు అని.. ప్లాట్ నేరేషన్, సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, బోర్ కొట్టించే స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మైనస్‌లని తెలిపాడు. ఇలా కొందరు పాజిటివ్‌గానూ, మరికొందరు నెగిటివ్‌గానూ సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ఓవరాల్‌గా అయితే మిక్స్‌డ్ టాకే వినబడుతోంది. మరి ఈ సినిమా హిట్టా, ఎ÷-లాపా అనేది కాసేపట్లో వచ్చే రివ్యూలో తెలుసుకుందాం. వెంకీ ల్యాండ్ మార్క్ ఫిల్మ్ అయిన ఈ 'సైంధవ్'ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

## బర్ల శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్ బాబు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 13 అక్షరం న్యూస్:** శనివారం మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పొంగులేటి విజయ ప్రస్థాన పత్యేక వీడియోను ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 13 (అక్షరంన్యూస్) ఖమ్మం:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయ ప్రస్థానంపై రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్' శీనన్న శపథం' శీర్షికతో రూపొందించిన ప్రత్యేక వీడియోను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం జనం మధ్య ఉండే పొంగులేటిపై కొన్నేళ్లుగా జరిగిన రాజకీయ కుట్రలు, వాటిని ఆయన అధిగమించి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన తీరును మెండెం కిరణ్ కుమార్ చక్కగా విశ్లేషించి చూపారని అభినందించారు. శీనన్నను అభిమానించే ప్రతి ఒక్కరూ మెచ్చేలా ఈ వీడియో ఉందని పేర్కొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా 30వ డివిజన్లో ముగ్గుల పోటీలు..

- ముఖ్యఅతిథిలు గా తుమ్మల యుగంధర్ , సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్



**ఖమ్మం/ తల్లాడ జనవరి 13 (అక్షరంన్యూస్) ఖమ్మం :** నగరంలో పంపింగ్ వెల్ రోడ్డు నందు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివకుమార్ మరియు శ్రీమతి స్వాతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల కోసం ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తుమ్మల యుగంధర్ , సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్ లు పాల్గొని పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానోత్సవం చేశారు . అనంతరం వచ్చిన అతిథులను శాలవలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో కమర్తపు మురళి , నగర గ్రంధాలయ చైర్మన్ ఆశ్రీఫ్ , కొప్పెర సరిత , లకావత్తు సైదులు , ఉస్మాన్ , కీత శీను , కమలా , వేణు , అర్వపల్లి అశోక్ , సాయి , చల్లా శీను తదితరులు పాల్గొన్నారు .

## వైరాలో ఎడిఎంఎస్ బైక్ షోరూం ప్రారంభం...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో సాయి కృష్ణ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆడమ్స్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను సాయి కృష్ణ ఏజెన్సీస్ నిర్వాహకులు ప్రముఖ వ్యాపారవేత్త దార పుల్లారావు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం సందర్భంగా షో రూమ్ లో సాయి కృష్ణ ఏజెన్సీస్ అధినేత దారా కృష్ణారావు, ఆధ్వర్యంలో కంపెనీ నిర్వాహకులు ప్రముఖులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పొల్యూషన్ నివారించేందుకు ఎలక్ట్రికల్ బైకులను తయారు చేయడం జరిగిందని అన్నారు. విద్యుత్
ఛార్జింగ్ తోనే తక్కువ ఖర్చుతో బైకులను వినియోగించుకోవచ్చని తెలిపారు. పది రూపాయల విద్యుత్ ఛార్జింగ్తో 120 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని అన్నారు. రిజిస్ట్రేషన్ నాన్ రిజిస్ట్రేషన్ వాహనాలు షో రూమ్ లో లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం ఎస్ కంపెనీ బాధ్యులు పి సంతోష్ కుమార్, ఇరిగి రవికుమార్, కుంచం వెంకన్న, మున్సిపల్ చైర్మన్ జయపాల్ కౌన్సిలర్ మాదినేని సునీత, కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, మిట్టపల్లి నాగి కట్ల సంతోష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సురేందర్, మన్నేపల్లి ప్రదీప్, వర్తక సంఘం నాయకులు మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, దారా శ్రీనివాసరావు, ధారా రవికుమార్, దారా మోహన్ రావు,
పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యంతో రహదారిపై అదుపు తప్పి బస్సు బోల్తా..

- షాట్ సర్క్యూట్ తో బస్సులో చెలరేగిన మంటలు.
- జిల్లా ఎస్పీ రితిరాజ్
- ప్రమాదంలో ఒక మహిళ మృతి,7గురు మందికి స్వల్ప గాయాలు,కర్నూల్ ఆసుపత్రికి తరలింపు.
- పోలీసుల తక్షణ స్పందన తో తప్పిన బారి ప్రాణ నష్టం.



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి13/అక్షరం న్యూస్:** మండల పరిధిలో శనివారం తెల్లవారు ఝామున సుమారు 02:30 గంటల సమయంలో బీచుపల్లి దగ్గర జాతీయ రహదారి -44 పై ప్రవేట్ ట్రావెల్ బస్ అదుపు తప్పి బోల్తా పడగ షాట్ సర్క్యూట్ తో మంటలు అంటుకొని దగ్ధమైన ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా 7గురు కి స్వల్ప గాయలు అయ్యాయని డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదంలో జరిగినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్, తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.అనంతరం 12.01.2024 నాడు రాత్రి 11:00 గంటలకు హైదరాబాద్ నుంచి 37 (32 మంది ఆన్లైన్లో బుకింగ్,5 గురు ఆరాంఘర్ చౌరస్తా దగ్గర ఎక్కారు) మంది ప్రయాణికులతో చిత్తూరుకు ఇద్దరు డ్రైవర్లతో బయలుదేరింది. హైదరాబాద్ నుండి జడ్చర్ల మునవర్ ధాబా వరకు ఒక డ్రైవర్ ఉన్నాడు. తరువాత మధ్యరాత్రి అందజ 01:00 గంటల సమయంలో రెండో డ్రైవర్ కి ఇవ్వడం జరిగింది. అయితే రెండవ డ్రైవర్ బీచుపల్లి దాటిన తర్వాత పదవ బెటాలియన్ సమీపంలో తెల్లవారుజామున అందాజ 02:30 గంటల సమయంలో బస్సు అదుపుతప్పి ఎన్ హెచ్-44 రోడ్డు ఎడమ వైపుకు పడిపోయింది. వెంటేనే సమాచారం అందుకున్న ఇటిక్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ సిబ్బంది అయిన కె. ప్రవీణ్,పిసి మరియు బి,వరద రాజు మరియు హైవే సిబ్బంది సంఘటన స్థలం కు వెంటనే చేరుకొని,వారు ఇటిక్యాల ఎస్ఐ పి.అశోక్ బాబు కు మరియు ఆలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రాజు కు మరియు పి.వెంకటేశ్వర్లు,డిఎస్పి గద్వాల్ కు సమాచారం అందించగా వెంటనే వారు కూడ అక్కడికి చేరుకొని బస్సు లో ఉన్న ప్రయాణికులను (36 మందిని) సురక్షితంగా బయటకు తీయడం జరిగింది. అందరిని కూడా కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఒక మహిళ బస్సు కింద ఇరుక్కపోవడవంతో అప్పటికే మెల్ల మెల్లగా ఏసి,షాట్ సర్క్యూట్ తో బస్సుకు మంటలు చెలరేగాయి అందులో ఆ మహిళా సజీవ దహనము అయి అక్కడిక్కడే చనిపోయారు.
తరువాత తోటి ప్రయాణీకుల ద్వారా,అక్కడకు వచ్చిన వారి కుటుంబ సభ్యుల ద్వారా మరణించిన మహిళ ను మోహిధిపట్నం హైదరాబాద్ కి చెందిన మాలతి భర్త మారుతి శ్రీనివాసులు,వయస్సు:40 సం. గా గుర్తించడం జరిగింది. ఈ ప్రమాదం లో స్వల్ప గాయాలతో బయటపడ్డ 7 గురు ప్రయాణికులను చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ హాస్పటల్ కు తరలించడం జరిగిందని,ఇటిక్యాల పోలీస్ లు, హై వే పెట్రోలింగ్ పోలీసులు వెంటనే స్పందించి ప్రయాణికులను బయటకు తీయడం ద్వారా బారి ప్రాణ నష్టాన్ని నివారించగలిగారు అనీ జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదం పై కేసు నమోదు చేయడం జరిగిందనీ మరియు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదంలో జరిగినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రయాణికుల లో అరుణ అనే మహిళ 10 తులాల బంగారం ఉన్న తన చేతి సంచిని మరచిపోగ పోలీస్ వారు ఆ ప్రదేశం లో వెతికి కాలిన బంగారం ను ప్రయాణికురాలు అరుణ,
ఆమే కుమారుడు భార్గవ్ లకు అప్పగించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

- బిజెపి మండల అధ్యక్షుడు వెంకట రామారావు

**ఖమ్మం/ తల్లాడ జనవరి 13 (అక్షరంన్యూస్):** వికసిత్ భారత యాత్ర కార్యక్రమంలో శని వారం తల్లాడ మండల పరిధిలోని వెంగన్నపేట అన్నారుగూడెం గ్రామాలలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పథకాలు వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజలను ఉద్దేశించి చేసినటువంటి పథకాలలో క్రింది స్తాయి లబ్ధిదారులకు అందించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వాటి ఆవశ్యకతను వివరిస్తూ ఇంకా ఆ పథకాలకు అమలు కానటువంటి లబ్ధిదారులందరినీ కూడా ఈ పథకాల యొక్క లబ్ధిని పొందాలని వివరిస్తూ గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొని పథకాల యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమాలలో ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ సిహెచ్ సౌభాగ్య వైద్యాధికారి డాక్టర్ గోపి అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత వ్యవసాయ అధికారి హసీనా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ప్రధాన కార్యదర్శిగాదె కృష్ణారావు కార్యదర్శులు తొండపు మధు రాయల రమేష్ యువమోర్చా అధ్యక్షులు కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు అన్నారుగూడెం గ్రామ సెక్రెటరీ వేణు, గుడురు గ్రామ సెక్రెటరీ చంద్రశేఖర్ ఏఎన్ఎంలు శిరీష, పద్మావతి, కోఆర్డినేటర్ నాగరాజు, శ్రీనివాసరావు, ఏజీ మహేందర్, గ్యాస్ ప్రతినిధులు శరత్ బాబుబాబు, వెంకటేశ్వర్లు, పోస్ట్ ఐబీఎం రావూరి అప్పారావు సురేష్ రైతులుఎల్లంకి వెంకటేశ్వర్లు గోవిందు శ్రీనివాసరావు, గోవింద నరసింహారావు, ఐకేపీ ప్రతినిధులు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్టిపిసిలో క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ జనవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో స్టేట్ లెవెల్ తెలంగాణ రూరల్ గేమ్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కం సెలక్షన్ విజేతలకు శనివారం సాయంత్రం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ బహుమతులు అందజేశారు. ఉదయం ప్రారంభమైన ఈ పోటీలలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని 20 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించి మన ప్రాంతానికి పేరు తీసుకురావాలని, ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, పాల్గొన్న విద్యార్థులు మరింత కష్టపడాలని సూచించారు..

క్రీడల్లో ఆసక్తి ఉండి ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు వారి సమస్యను నా దృష్టికి తీసుకు వస్తే వారిని అన్ని విధాలుగా ఆదుకోవడంతో పాటు ప్రోత్సాహం అందిస్తానని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహంకాళి స్వామి పెద్దొల్లి ప్రకాష్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అప్పుడే పుట్టిన పసికందును చెత్తకుప్పలో పడేసిన కసాయి తల్లి




**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/జనవరి 13(అక్షరం న్యూస్):** నవమాసాలు మోసి పురిటి నొప్పుల భరించి కడుపారా కన్న ఓ కసాయి తల్లి కఅప్పుడే పుట్టిన పసికందును చెత్త కుప్పలో పడేసిన హృదయ విదారక సంఘటన తెలకపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో శనివారం ఉదయం ప్రసవించిన గుర్తు తెలియని కసాయి తల్లి కండ్లు కూడా తెరవని పసి కందును గ్రామంలోని హరిజనవాడలోని మామిళ్ళపల్లి సాయిలు ఇంటి సమీపంలో చెత్త కుప్ప లో పడేసిందని గుర్తించిన గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి కళ్ళు తెరవని పసికందును చేరదీసి అతనికి సపర్యాలు చేసి సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ తెలిపారు.

## సింగరేణి నిర్వాసిత గ్రామం మల్కాపూర్ అభివృద్ధికి సహకరించాలని సింగరేణి సిఎండి కి విజ్ఞప్తి



**జ్యోతి నగర్ జనవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సింగరేణి భూమి దోస్తుల గ్రామమైన మల్కాపూర్ ఐదో డివిజన్లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సింగరేణి సిఎండికి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండి రహీం శనివారం వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు నిర్మించాలని ఆంజనేయ స్వామి ఆలయ మండపం నిర్మించాలని ప్రశాంత్ నగర్ లో సిమెంట్ రోడ్లు విధి దీపాలు వేయాలని కోరారు. మల్కాపూర్ గ్రామంలోని చెరువు పూడిక తీయించాలని విజ్ఞప్తి చేశారు

## సిఎండి బలరాం ను గజమాలతో సన్మానం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 13/అక్షరం న్యూస్:** సింగరేణి సీ అండ్ ఎండి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా శనివారం రామగుండం రీజియన్ కు విచ్చేసిన ఎన్ బలరాం నాయక్ ఐఆర్ఎస్ కి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సంఘటిత, అసంఘటిత కార్మిక విభాగం కన్వీనర్ పెంచల తిరుపతి,కాంగ్రెస్ పార్టీ సంఘటిత అసంఘటిత కార్మిక విభాగం రామగుండం1 కన్వీనర్ జనగాం శ్రీనివాస్, నాయకులు ఆరుగంటి కృష్ణ,అప్సర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని గజమాలతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘటిత సంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.

## బైక్ ఢీ కొని వ్యక్తి కి తీవ్ర గాయాలు

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి13(అక్షరం న్యూస్):** మండల కేంద్రము లో మెయిన్ రోడ్ మీద ఈసం ముత్తయ్య (55) సంవత్సరాలు అనే వ్యక్తి నర్సంపేట నుంచి ఇల్లందు కు బైక్ మీద వ్యక్తులు ఢీ కొట్టడంతో కుడి కాళ్ళు విరిగిపోయింది వెంటనే ప్రజలు చేరుకొని 108 వాహనం పై చికిత్స కోసం ఆసుపత్రి గ్రామస్తులు తరలించారు





# ఒగ్గు.. బీర్ల కళాకారుల సంక్షేమానికి అంకిత భావంతో కృషి చేస్తా..





**- కోడూరులో క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) జనవరి 13:** ఒగ్గు.. బీర్ల కళాకారుల సంక్షేమానికి అంకిత భావంతో కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరిఅన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో ఒగ్గు..బీర్ల కళాకారులతో పాటు కుర్మ సంఘంకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కడియం శ్రీహరి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒగ్గు,బీర్ల కళాకారులకు పెన్షన్తో పాటు ఇళ్లు మంజూరుకు, కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు కేటాయిం యి చడానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా కేంద్రంలో ఒగ్గు కళాకారులకు డోలు, తదితర అంశాలపై పరిపూర్ణ శిక్షణ ఇచ్చేందుకు అనువుగా ఉండే కమ్యూనిటీ భవన నిర్మాణం చేపట్టడంతో పాటు భవనానికి చుక్క సత్తయ్య పేరు నామకరణం చేయడానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మడికంటి కరుణాకర్, జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, ఎంపిపి మేకల వరలక్ష్మి, మారజోడు రాంబాబు, ఎంపిటీసీ గూడెల్లి శీరిష, రాష్ట్ర ఒగ్గు బీర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒగ్గు దర్శయ్య, చౌదరిపల్లికుమారస్వామి, కడకంచి పాపయ్య,ఒగ్గు రవి,యాదయ్య, జంగిటి సిద్దులు, జూకంటి రాజు, జోగు గట్టయ్య, గొరిగే భాస్కర్, సత్తయ్య,తిరుపతి,రమేష్ అర్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు జలయంలో తెప్పెల పోటీలు...!



**- ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**- నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ప్రభుత్వ విప్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 13 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ముదిరాజ్ మత్స్యకార సంఘం వారి ఆధ్వర్యంలో(మిడ్ మానేరు) శ్రీరాజరాజేశ్వరీ జలాశయంలో నిర్వహించిన తేప్పల పోటీలకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జండా ఊపి ప్రారంభించారు.. పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రావరం గ్రామ ప్రజలకు,ముదిరాజ్ కులస్తులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి అంటేనే ఆంధ్ర పల్లెటూర్లో కోడిపందాలు,ఎద్దుల పోటీలు గుర్తుకొస్తాయని అయితే వాటిని మైమరిపించేలా అంతే హుషారుగా తెప్పల పోటీలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రవరం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ముదిరాజ్ కులస్తులను అభినందించారు..తెప్పల పోటీలను ఇతర రాష్ట్రాల్లో చూస్తుంటాం కానీ ఈ పోటీలను మన ప్రాంతంలో నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.ఈ పోటీల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాషం,శారీరక దృఢత్వం లభిస్తుందని,విజయం సాధించిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు..సొసైటీల ద్వారా మత్స్యకారులకు రుణాలు మంజూరు చేస్తున్నామని కావున అందరూ వినియోగించుకోవాలని అన్నారు.. మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు.. వచ్చే సంవత్సరం ఈ తేప్పల పోటీలను అందరం కలసి జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకుందాం అన్నారు..

# బస్సు బోల్తా పడిన వెంటనే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని అర్ధనాథాలతో బయటపడిన ప్రయాణికులు



**- పదవ బెటాలినికి ఎదురుగా అమెజాన్ జగన్ వోల్వో బస్సు అదుపుతప్పి**
**- బోల్తా ఒక మహిళ మృతి**
**- మిగతా వాళ్ళు సేఫ్.**
**- బస్సులో సుమారు 35 మంది ఉన్నట్లు తెలిపారు.**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి13/అక్షరం న్యూస్:** హైదరాబాద్ మియాపూర్ నుంచి కడపకు వెళ్తుంటే మూడు గంటల సమయంలో ప్రమాదం. బస్సు పడిన మరుక్షణమే హైవే పెట్రోలింగ్ పోలీసులు ఇటిక్యాల మండలం పోలీసులు,బస్సు ప్రమాద సంఘటన స్థలం వద్ద ఉన్న వారు కాపాడిన హైవే పెట్రోలింగ్ పోలీసులు.బస్సు బోల్తా పడిన రెండు నిమిషాల్లోనే బస్సులో మంటలు. బస్సు బోల్తా పడిన వెంటనే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని అర్ధనాథాలతో బయటపడిన ప్రయాణికులు.

హైదరాబాదు మియాపూర్ నుంచి కడప కు వెళుతున్న అమెజాన్ జగన్ వోల్వో బస్సు బీచుపల్లి కృష్ణ నది దాటిన తర్వాత ఎర్రవల్లి మండలం పదవ బెటాలియన్ సమీపంలో బస్సు బోల్తా పడి ఒక మహిళ మృతి చెందగా మిగతా 30 మందికి పైగా ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఎన్ హెచ్ ఎ ఐ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది బస్సు ప్రమాద సంఘటన దగ్గర ఉన్న వాళ్లు బస్సు ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బస్సు బోల్తా పడి మంటలు చెలరేగిన సందర్భంలో ప్రయాణికులను కాపాడారు. 30 మంది ప్రయాణికులు సేఫ్గా బయట పడ్డారు కానీ ఒక మహిళను కాపాడే ప్రయత్నంలో బస్సులో ఉండి బయటికి రాలేని స్థితిలో చెయ్యి విరుక్కపోవడంతో ఒక మహిళ బస్సులోనే మృతి చెందడం జరిగింది. అని ఎన్ హెచ్ఎఐ పెట్రోలింగ్ వారు తెలిపారు. అమెజాన్ జగన్ వోల్వో బస్సులో ఇద్దరు డ్రైవర్లు శంషుద్దీన్, ఏసెప్ ఉన్నట్లు ఏసేపు అనే డ్రైవర్ హైదరాబాదు నుంచి 12 నుంచి 1:00 మధ్య బయలుదేరి జడ్చర్ల దగ్గరికి వచ్చిన తర్వాత రెండో డ్రైవర్ శంషుద్దీన్ కి ఇవ్వడం జరిగిందని యేసేపు రెస్టు తీసుకున్నట్లు అయితే శంషుద్దీన్ డ్రైవర్ బీచుపల్లి దాటిన తర్వాత పదవ బెటాలియన్ సమీపంలో బస్సు అదుపుతప్పి కింద పడిందని నిద్రమత్తులో లేసి చూసేసరికి ప్రమాదం జరిగిందని బస్సులో 30 పైగా ప్రయాణికులు ఉన్నట్లు అందరిని సేవ్ చేయగా ఒక మహిళ చనిపోయినట్లు డ్రైవర్ ఎసెప్ తెలిపారు. బస్సు ప్రమాదం నుంచి బయట పడిన ప్రయాణికులలో కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినట్లు ఇందులో ఇద్దరుకి మేజర్ గా గాయాలైనట్లు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయినట్లు మిగతా వారందరికీ సేఫ్ గా ఉన్నట్లు ఎన్ హెచ్ ఎ ఐ పెట్రోలింగ్ వరకు తెలిపారు. ప్రత్యక్ష సాక్షి కాంగ్రెస్ నేత గద్వాల్ కు చెందిన కలీం మాట్లాడుతూ బస్సులో ఆకారాలు చేస్తూ అందరూ అప్రమత్తమై బయటకు వచ్చారు. అందరిని కూడా కాపాడే ప్రయత్నం చేశాము. ఒకరు మాత్రం బస్సులో ఇరుక్కుపోవడంతో ఆ మహిళా ప్రయాణికురాలు సజీవ దహనము అయింది మా కళ్ళముందే అని చెప్పారు. బయటపడ్డ ప్రయాణికులకు సహాయం చేసి కర్నూలుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారికి సహాయం చేశాము.





# హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు...!




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 13 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున శ్రీ సరస్వతీ శిశు మందిర్ మైదానంలో మహిళా సోదరీమణులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందూ ఉత్సవ సమితి పెద్దలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కాగా ఈ పోటీల్లో మహిళాసోదరీమణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అందమైన రంగవల్లులతో ప్రాంగణాన్ని అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో సుభాష్ నగర్ కి చెందిన సుమలత, ద్వితీయ స్థానంలో రాంమందిర్ వీది కి చెందిన మాదవి, తృతీయ స్థానంలో సాయి నగర్ కి చెందిన ఆర్.శ్రీలత, విజేతలుగా నిలిచారు.వీరికి హిందూ ఉత్సవ సమితి సభ్యులు బహుమతులతో పాటు మొమెంటో ప్రదానం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు మరియు ఆర్ ఎస్ ఎస్ వివిధ క్షేత్రాల కార్యకర్తలు,పట్టణ మహిళా సోదరీమణులు,బాలికలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఆర్జీ1 ఏరియాలో పర్యటించిన ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐ ఆర్ ఎస్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 13/ అక్షరం న్యూస్:** సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం,ఐఆర్ఎస్ శనివారంరోజున ఆర్జీ1 ఏరియాలో విస్తృతంగా పర్యటించారు.సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి భాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సరిగా ఆర్జీ 1 ఏరియా బంగ్లాస్ ఏరియాకు విచ్చేసిన సందర్భంగా వారికి జీఎం చింతల.శ్రీనివాస్ పుష్ప గుచ్చేం అందించి శాలువాతో సన్మానించి వారికి స్వాగతం పలికారు.

తదనంతరం జి.డి.కే 2 ఇంక్లైన్ భూగర్భ గని లోకి వెళ్లి అక్కడ బొగ్గు ఉత్పత్తి రక్షణ చర్యల గురించి చర్చించారు. ఉదయం షిఫ్ట్ కార్మికులతో మాట్లాడి వారితో కలిసి క్యాంటీన్ లో అల్పాహారం తీసుకుంటున్నారు. కార్మికులు అందరూ కలిసి కట్టుగా రక్షణ తో బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు.కంపెని ఉద్యోగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పటు పడుతుందని, ఉద్యోగుల అవసరాలకు తగ్గట్టు అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతుందని అన్నారు. కార్మికుల శాశ్వత త్రాగు నీరు అందించుట కోసం త్వరలో రాపిడ్ గ్రావిటి ఫిల్టర్ నిర్మాణానికి భూమి పూజా చేసుకోనున్నామని తెలిపారు. తదనంతరం ఏరియా జీఎం లతో బొగ్గు ఉత్పత్తి మెరుగు పరుచుటకు తగు సలహాలు, సూచనలు ఇవ్వటం జరిగింది. సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాదించుటకు చేపట్టవలసిన చర్యల గురించి మ్యాపుల ద్వారా చర్చించారు.నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి ఉద్యోగులు కృషి చేయాలనీ అన్నారు.అర్.జి.1,2,3,ఏఎల్పీ,శ్రీరాంపూర్ ఏరియా లజీఎంలతోబొగ్గుఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను తెలుసుకొని తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది.వారి వెంట జీఎం పర్సనల్ (ఐ.ఆర్.పిఎం) బి.హనుమత్ రావు,అర్.జి.2 జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ,ఆర్.జీ-3 జీ.ఎం ఎన్. సుధాకరరావు,ఏ.పీ.ఏ.జీ.ఎం.కే.వెంకటేశ్వర్లు, శ్రీరాం పూర్ ఏరియ జిఎం సంజీవ రెడ్డి,జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య,ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్,ఏజీఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఏజీఎం ఈ%ఉ%ఎంరామూర్తి,ఏజెంట్లుచిలకశ్రీనివాస్,బి.సైదులు,ఇతరఅధికారులుఆంజనేయులు,శ్రీమతి ఎస్.ధనలక్ష్మి బాయి,నాగేశ్వర్ రావు,డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్,మదన్మోహన్,బాలసుబ్రమణ్యం,అభిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి,పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవంతో పండ్లు పంపిణీ







**- 365 రోజులలో 77వ రోజు ఉచిత నిత్యఅన్నదానం**

**మంచిర్యాలబ్యూరో,జనవరి12,(అక్షరం న్యూస్):** :అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ కాబడిన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం(13 జనవరి1879)సందర్భంగా లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని మాతా శిశు కేంద్రంలో శనివారం150 మంది గర్భిణులకు పండ్లు,బ్రెడ్ లు పంపిణీ చేశారు.అలాగే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 365 రోజులు ఉచిత నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆరోజు 77వ రోజుతొ పాటు సీనియర్ లైన్ మెంబర్ లయన్ పి.హనుమంతరావు మనవడు విహాన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని కూడా 200 మందికి భోజన సదుపాయాన్ని ఆ మాతా శిశు కేంద్రానికి వైద్య చికిత్సల నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లకు ఆసుపత్రిలోని రోగుల కూడా ఆ సదుపాయం సమకూర్చారు.ఆ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు లయన్ బాలాజీ,కార్యదర్శి లయన్ వెంకటేశ్వర్లు,ప్రోగ్రాం చైర్ పర్సన్ లయన్ పి.హనుమంతరావు,సీనియర్ లయన్ మెంబర్స్ లయన్ వి.మధుసూదన్ రెడ్డి,లయన్ వి.వినయ్ కుమార్,లయన్ తిరుపతిరెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్షా ఏర్పాటు చేసిన ఆర్కేపి ముస్లిం మైనార్టీ సోదరులు



**- హిందూ ముస్లిం భాయ్..భాయ్..స్నేహంతో కలిసి మెలిసి ఉండాలి**

**- ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు ఎండి.అబ్దుల్ అజీజ్**

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి13,(అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు ఎండి.అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏజోన్ ప్రాంతంలో గల శ్రీ కోదండ రామాలయంలో శనివారం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో అయ్యప్ప స్వాములకు(బిక్ష)అన్నదానం చూడ చక్కగా ప్రేమతో ఏర్పాటు చేసారు.ఆ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం ఆర్కేపి ముస్లిం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఈ ఏడాది కూడా ఆ స్వాములకు ఆరోజు అన్నదానం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేశారు.ఆ దీక్ష చేపట్టిన స్వాములు శబరిమలైయాత్రను సైతం దిగ్విజయంగా పూర్తి చేసుకొని సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు.ఆ నేపథ్యంలోనే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా అందరం కలిసి మెలిసి స్నేహభావంతో ఆదర్శనంగా ఉండాలని ప్రతి ఒక్క పండుగను కూడా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్ని మతాల సంప్రదాయాలను మంచిగా గౌరవిస్తూ నేటి సమాజ శ్రేయస్సు కోసం మాత్రమే పాటుపడాలని అజీజ్ ఆకాంక్షించారు.

ఆ కార్యక్రమంలొ ముస్లిం సోదరులు నజీరోద్దీన్, ఖాజా,షఫీ, పాషా,గౌస్,మేరజ్, అంకుష్,ఇమామ్,అబ్దుల్ అజీజ్,పట్టణ ఎస్సై.జి రాజశేఖర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పల్లెరాజు, రఘునాథ్ రెడ్డి,మహంకాళి శ్రీనివాస్,ఇందాస్,బియబాని,శ్రీనివాస్ గౌడ్,సత్యపాల్,ఎర్రబెల్లినాజేష్, దేవేందర్,అయ్యప్ప స్వామి యొక్క గురుస్వాములు నర్సింగం గౌడ్,వెంకన్న,అయ్యప్ప స్వాములు సురేందర్,పోలం సత్యం,వేణు, రమేష్,కౌన్సిలర్ జాడి శ్రీనివాస్,కో-ఆప్షన్.సభ్యులు సుదర్శన్ గౌడ్, తవక్కల్ పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## అనురాధను అభినందించిన గవర్నర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ జనవరి 13 (అక్షరం న్యూస్):** కదం కదం కలిపిన బహుజన మహిళల దిశా నిర్దేశం 75 మంది రచయిత్రుల స్వగతాల రూపకల్పనలతో వెలువడిన సంకలనం బహుజన మహిళ కలాలు మహిళాభ్యుదయాన్ని కాంక్షిస్తూ బహుజన రచయిత్రులను ప్రోత్సహించి , సమానత్వ సాధనే ధ్యేయంగా రూపొందించబడిన బహుజన మహిళా కలాలు పుస్తకావిష్కరణ ఈ సంవత్సర ఆరంభంలో గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ చే ఆవిష్కరించబడింది. ఈ పుస్తక రచనా సహకారంలో పాల్గొన్న 15 రచయిత్రులు హైదరాబాదులోని రాజ్ భవన్ లో శుక్రవారం గవర్నర్ తమిళ్ సై ని మర్యాదపూర్వకంగా కలిశారు.రచనా రంగంలో మహిళలు రాణించాలంటే ఎన్నో సమస్యలను అధిగమించి ముందుకు వచ్చి తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా 15 మంది రచయిత్రుల్లో ఒకరైన అనురాధ మెరుగు ని గవర్నర్ అభినందించారు. అనురాధ ప్రస్తుతం మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. బహుజన మహిళాకలాలు పుస్తకాన్ని సావిత్రిబాయి పూలే, రమాబాయి అంబేద్కర్ లకు అంకితమిచ్చారు.

## శనక్కాయల నరసింహారావుకు నివాళులర్పించిన గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు..



**ఖమ్మం/తల్లాడ జనవరి 13 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని నరసింహారావు పేట గ్రామానికి చెందిన శనక్కాయల నరసింహారావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసింహారావు మృతి బాధాకరమన్నారు.

ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ చల్లగుండ్ల కృష్ణ, నాయకులు కొమ్మినేని బాబు, సుంకర గోపాలరావు, బాలాజీ, స్థానికులు గ్రామస్తులు ఉన్నారు.

## వీరభద్రుడికి లక్ష బిల్వార్చన



**హనుమకొండ/భీమదేవరపల్లి/ జనవరి 13 (అక్షర న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వీరభద్రుడికి ఆలయ అర్చకులు లక్ష బిల్వార్చన నిర్వహించారు. లోకకళ్యాణార్థం స్వామివారికి నిర్వహించే లక్ష బిల్వార్చన లో భాగంగా ముందుగా స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహావచనం, నిత్యోపాసన, నిత్య హోమాలు, హారతి, మంత్రపుష్పం గావించి లక్ష ప్రతులతో అర్చన తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం మహాన్యాసం, మహాలింగార్చన, జ్యోతి లింగార్చన, బిల్వార్చన గావించి తీర్థ ప్రసాద వితరణ చేయనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఇందులో ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ ఉన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నా రిటైర్డ్ సింగరేణి కార్మికుడు



**పెద్దపల్లి రూరల్ జనవరి 13 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు 58 సంవత్సరాల నర్రపోచాలు శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన మృతుని బంధువులు వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు, పోచాలు మరణించినట్లు ధ్రువీకరించారు.

మద్యానికి బానిసైన నర్రపోచాలు, మద్యం మత్తులో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు, కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ మల్లేష్ తెలిపారు. మృతుడు నర్రపోచాలుకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## కళాంజలి నాయుడు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.13/ అక్షరం న్యూస్:** పాల్వంచ పట్టణానికి వచ్చి 50 సంవత్సరాల పాటు కళాంజలి గోల్డ్ షాప్ నిర్వహిస్తున్న విశేష సేవలందించిన కళాంజలి గోల్డ్ షాప్ యజమాని, వ్యాపారస్తులు ఎన్. పి నాయుడు ను పలువురు సన్మానించి అభినందించారు. శనివారం స్థానిక చలవాది ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని శాలువా, పూలమాలతో నాయుడు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ జాలే జానకిరెడ్డి, కందుకూరి రాము, దారా చిరంజీవి, గందు భరత్, మల్లేష్ నాయుడు, ముగితే శ్రీను, బోసు బాబు, అడ్వకేట్ మల్లెల ఉషారాణి, మల్లెల రామనాధం తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** అయోధ్య రాముని అక్షింతల కార్యక్రమంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మొదట హనుమాన్ దేవాలయం నుండి బయలుదేరీ వాడవాడలా రాముని పల్లకిసేవతో వెళ్లి ప్రతి ఇంటికి అక్షింతల ఇతర గావించారు.గ్రామమహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొని అక్షింతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు మురళి మరియు భక్తులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు...

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...**



**బచ్చన్నపేట/జనవరి13/అక్షరం న్యూస్:** జనగామ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో ,రంగు రంగుల ముగ్గులతో సంబరాలను జరుపుకోవాలని కోరారు.

## ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు...!

**- అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 13 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆలోచనలో విశ్వాసం, కార్యాలలో ధైర్యం, మాటలలో వివేకం, జీవితంలో సేవ మార్గం కలిగి ఉన్న వ్యక్తి మన డాక్టర్ వాసాల శీనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని వేములవాడ మండలం నాంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది డాక్టర్ శ్రీనివాస్ పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ వాసాల శ్రీనివాస్ సేవలను గ్రామస్తులు గుర్తించి గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో నాంపల్లి గ్రామస్తులు వాసాల శ్రీనివాస్ అభిమానులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.

## బయలాజికల్ సైన్స్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ జనవరి 13 అక్షరం న్యూస్:** తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా శాఖ 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా విద్యాధికారి మాధవి ఆవిష్కరించారు క్యాలెండర్లను ఉపాధ్యాయ సంఘం నాయకులకు అందజేశారు కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు డాక్టర్ పిఎం షేక్ ఐ.విజయ్ కుమార్ సిహెచ్ మల్లేష్ గౌడ్ కవిత అజీముద్దీన్ పెద్దపెల్లి జిల్లా జీవశాస్త్ర ఫోరం అధ్యక్షులు గూళ్ళ అంజన్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నరేష్ అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ మోహన మూర్తి మహిళ ఉపాధ్యక్షురాలు పరిమళాదేవి కోశాధికారి జి దేవేందర్ మీడియా సెక్రెటరీ మహిపాల్ రెడ్డి రాజు రాములు జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరు జలాశయంలో తెప్పలపై విహరించిన వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి...!

**- ఉత్సాహంగా, ఉల్లాసంగా జలాశయంలో తెప్పపై తిరుగుతూ చూపారులను ఉత్సాహ పరిచిన డి.ఎస్.పి.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 13 (అక్షరం న్యూస్):** సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని జలాశయంలో ఏర్పాటుచేసిన తెప్పల పోటీల్లో వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలాశయంలో స్వయంగా తెప్పపై విహరిస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. స్వయానా భారీ నీటిలో తెడ్డుతో ఈదుకుంటూ కొంత దూరం వెళ్లి అక్కడున్నటువంటి ప్రజలను ఆశ్చర్యపరిచారు. మిడ్ మానేరు జలాశయంలో తెప్పల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కేరళ తరహా సాంప్రదాయాలను మన ప్రాంతంలో నిర్వహించడం తో స్థానిక ప్రజల్లో రెట్టింపు ఆనందాన్ని కలిగిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# నాగారం లో గ్రామపంచాయతీ భవనం, కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి - 13 అక్షరం న్యూస్:** మంథని మండలం నాగారం గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం సాయంత్రం పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 16 లక్షలు అంచనా విలువతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్. నిధులు 22.40 లక్షల అంచనా విలువతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి యావత్ రాష్ట్రానికి సంబంధించిన ప్రజానీకం మార్పు కోరారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకొచ్చాం అని, చెప్పిన విధంగానే ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు బస్ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచామని, నాగారం గ్రామంలో నేను, మా నాన్నగారు శ్రీపాద రావు గారు చెప్పిన విధంగా మొదలు పెట్టిన ఈ ప్రయాణం అభివృద్ధి, ఇళ్ళ విషయంలో కొనసాగిస్తున్నామని, మిషన్ భగీరథ కంటే ముందే రెండు స్కీములను ప్రవేశ పెట్టడం జరిగిందని మంచినీటి సౌకర్యం కల్పించడం, రోడ్లు వేశామని, దుబారాగా రోడ్లు వేసే ప్రయత్నం చేయలేదని, మనం అవసరాలకు తగ్గట్టుగా రోడ్లు వేసుకున్నమని, ఆర్థిక క్రమశిక్షణతో వచ్చిన రెవెన్యూను సరైన విధానంలో తీసుకెళ్లి మేము చెప్పిన ప్రతి ఒక్కటి అమలు చేస్తామని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులలో డూప్లికేసి లేకుండా అర్హులకు లబ్ధి చేకూరే విధంగా, ఇల్లు లేని నిరుపేదకు ఇళ్లు అందించాలని, పెన్షన్లు లేని వారికి పెన్షన్ లు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు సేకరించడం జరిగిందని, ఓపికతో ఉండాలని, తప్పకుండా ఒకటి తర్వాత ఒకటి అమలు చేయడం జరుగుతుందని, 9 సంవత్సరాలు పాటు నా పరంగా నిలబడి, ఎన్ని ఇబ్బందులు ఏర్పడిన ముందుకు నడిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంథని ఎంపిపి కొండ శంకర్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా పనిచేసి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలి



**- ...రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -13 అక్షరం న్యూస్:** ప్రభుత్వ అధికారులు జిల్లా అభివృద్ధికి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రణాళికబద్ధంగా లక్ష్యాలు సాధించి మంచి పేరు సాధించి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.

శనివారం మంథనిలోని తన క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు.

లిముందుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన ప్రగతి వివరాలను వివరించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయడం జరిగిందని రెండు లక్షల 40 వేల 225 దరఖాస్తులు వచ్చాయని, 99.68 శాతం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నామని, ఈ రోజు మొత్తం ప్రక్రియ పూర్తి చేసుకుంటామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో విజయవంతంగా నడుస్తున్నదని తెలిపారు. తమ ఆదేశాల ప్రకారం జిల్లాలో అభివృద్ధి లక్ష్యాలు సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి ప్రభుత్వ శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకుని శాఖల వారిగా సమీక్షిస్తూ సాధించవలసిన ప్రగతిపై సూచనలు, సలహాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో జిల్లాలో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అందరూ సహకరించి, సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యే దిశగా పని చేయాలని, గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు నా పని తీరులో రాజీ లేకుండా సమర్థవంతంగా పని చేయడం జరిగిందని, ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, కార్యాలయాల చుట్టూ తిప్పించుకునే విధానం మారాలని, త్వరలో సిటిజన్ చార్ట్ తీసుకొస్తున్నామని తెలిపారు.

లిమహాలక్ష్మి పథకంలో భాగంగా లి జిల్లాలో ఆర్టీసి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా నడుస్తున్నదని, ఆక్యుపెన్సి రేట్ దాదాపు 80 శాతం నుండి 90 శాతం కు పైగా చేరుకున్నదని,మహిళలు సంతోషంగా ప్రయాణం చేస్తున్నారని, ఇప్పటివరకు మంథని డిపో పరిధిలో 2,12,773 మంది మహిళలు, గోదావరిఖని డిపో పరిధిలో 5,67,909 మహిళలు జీరో టికెట్టు తో ప్రయాణం సాగించారని, మంథని పరిధిలో 88 శాతం, గోదావరిఖని డిపో పరిధిలో 90 శాతం అక్యుపెన్సి రేటు చేరిందని తెలిపారు.

సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఎంతమంది ప్రయాణం చేస్తారు, ఎన్ని బస్సులు ఆదనంగా కావాల్సి ఉంటుంది అనే విషయం తెలియజేయాలని, మహాలక్ష్మి పథకం అమలు తీరును అధికారులు తనిఖీ చేసి పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని లోటుపాట్లను సవరించే విధంగా సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ లో 10 లక్షల సదుపాయాన్ని అమలు చేసినప్పటి నుండి జిల్లాలో ఇప్పటివరకు 1081 మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.

మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించి యంత్రాంగం పని తీరు మారి సమర్థవంతంగా అభివృద్ధి చేసేలా కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు మోడల్ మున్సిపాలిటీలు గా, కార్పొరేషన్ మోడల్ మునిసిపల్ కార్పొరేషన్ గా మారేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రొటీన్ గా పని చేయకుండా సమర్థవంతమైన విధులను నిర్వహిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక పనులను, పెండింగ్లో ఉన్న పనులను ఏ విధంగా పూర్తి చేద్దాం అనే ఆలోచన ఉండాలని, మార్చి లోపల ఎన్ని కంప్లీట్ చేసుకోవచ్చు నివేదిక తయారు చేయాలని, మార్చిలోపల పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, క్యారీ ఓవర్ ఫండ్స్ పనులను పూర్తి చేయాలని అన్నారు. మన ఊరు మన బడిలో ఇప్పటివరకు ఎన్ని పనులు పూర్తి చేసాం, ఇంకా ఎన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయి, ఏ ఎ పనులు చేయాల్సి ఉన్నది నివేదిక తయారు చేయాలని, విద్యాపరంగా జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. శాఖా పరంగా చేపట్టే కార్యక్రమాలలో కొన్ని శాఖల్లో ఇంప్రూవ్మెంట్ ఉండాలని, పనితీరులో మార్పు రావాలని సూచించారు. జిల్లాలోని ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా మార్పు తీసుకొని రావాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కలెక్టర్ తో సమీక్షిస్తానని శాఖల వారీగా ఇంప్రూవ్మెంట్ కనబడాలని సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం సమర్థవంతంగా పని చేయాలని, అన్ని విభాగాలలో మార్పు కనబడాలి అని, జిల్లాలో గతంలో అల్లకల్లోలం సృష్టించారని, ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా పోలీసులు సహకరించాలని లిసి.పి. రెమా రాజేశ్వరికిలి తెలిపారు.

ఖరీఫ్ 2023-24 వరి ధాన్యం సేకరణ కొరకు జిల్లాలో 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు ఒక లక్షా 88 వేల 918 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, దీని విలువ 415.77 కోట్లు కాగా, 88 శాతం డబ్బులు 365.53 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని మార్కెటింగ్ అధికారి మంత్రికి తెలుపగా, ఈసారి ధాన్యం సేకరణలో తరుగు, తేమ పేరిట ఒక్క రైతు నుండి కూడా గింజ తగ్గింపు తీయలేదని, తీసుకున్న ధాన్యానికి పూర్తి చెల్లింపులు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో లిమార్పు సాధ్యమైందనిలి ప్రతి రైతు సంతోషంగా ఉన్నారని మంత్రి తెలిపారు.

ఉద్యానవన శాఖ ద్వారా జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల సాగును ప్రోత్సహించాలని, రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, పశు సంవర్ధక శాఖ, డి.ఆర్.డి.ఓ శాఖ పనితీరును పరిశీలిస్తూ ఈ.జి.ఎస్, ఆసరా పెన్షన్ లు, సెర్ప్ యాక్టివిటీస్ పెరగాలని చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధికి ప్రోత్సహించాలని, వైకుంఠధామా లలో, సెగ్రిగేషన్ షెడ్డుల్లో పూర్తి సౌకర్యాలు కల్పించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగిందని, మెప్మా ద్వారా అర్బన్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి సమర్పించాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. టూరిజం అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.అందరం కలిసికట్టుగా పనిచేసే జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా మార్పు చేయాలని, ప్రణాళికలు రూపొందించుకొని పని చేద్దామని, ప్రభుత్వ పరంగా ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు.దఈ సమావేశంలో అతను కలెక్టర్ జే.అరుణ శ్రీ,, జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్, డి.ఆర్.డి.ఓ. శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమా కాంత్, డిపిఓ చంద్రమౌళి, డీ.ఎస్.ఓ. ఏ. ప్రేమ్ కుమార్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి ఈ. ఈ., డి.పి.ఆర్.ఈ., తదితరులు పాల్గొన్నారు.

# దుద్దెనపల్లిలో వికాస్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ,



**కరీంనగర్/సైదాపూర్,జనవరి13(అక్షరం న్యూస్):** మండలంలోని దుద్దెనపల్లి గ్రామములో వికాస్ భారత్ సంకల్ప యాత్ర శనివారం ప్రారంభించారు.ఎల్ ఈ డి స్క్రీన్ వ్యాన్ ద్వార కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను మండల గ్రామస్థాయి అధికారులు సమక్షంలో స్క్రీన్ పై చూపించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.వికాస్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిపెల్లి యుగేందర్‌రెడ్డి,ఎంపీటీసీ చాడ చైతన్య, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు,ఎంపీవో సురెందర్ కుమార్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య,మెడికల్ సూపర్ వైజర్ సమ్మయ్య,ఏఈఓ రజినీకాంత్,హెల్త్ సిబ్బంది లక్ష్మయ్య,ఆరోగ్యమిత్ర శ్రీనివాస్‌రెడ్డి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప,సిసి రమేష్, అంగన్‌వాడీ టీచర్ నిర్మల,విఓఏ లు హైమావతి,సునీత,మిషన్ భగీరథ వాటర్ టెస్టర్ అబ్జర్వర్ సురేష్,పంచాయతీ కార్యదర్శి సుష్మ,బిల్ కలెక్టర్ అశోక్, ఉజ్వల గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గ్రామస్తులు పాల్గొన్నారు.